ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 16, జూన్ 2024 16 పేజీలు

# కలెక్టర్ విపి గౌతమ్ బదిలీ



2 లో..

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** పరిపాలనాధ్యక్షుడిగా పేరు సంపాదించినప్పటికి ప్రభుత్వ పధకాల పేరుతో పేదల వద్ద డబ్బుదండుకున్న పవర్ బ్రోకర్లను నిరోధించడంలో విఫలమయ్యారని పేరును జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న వి.పి.గౌతమ్ మూటకట్టుకున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పవర్ పార్టీ అధినేతలతో మితిమీరిన సానిహిత్యం ఆయనకు ఈ పేరు తెచ్చిపెట్టింది.దానికి ఫలితంగా ప్రభుత్వానికి చెందిన ప్రతి పథకంలోనూ ప్రజా ప్రతినిధులే నేరుగా లక్షల రూపాయల మాముళ్లను వసూళ్లు చేశారు. దళితబందు పేరు మొదలుకొని డబుల్‌బెడ్రూమ్ ఇండ్ల వరకు వాళ్ల అవినీతి అడ్డు అదుపులేకుండా పోయింది. ప్రజా ప్రతినిధులు అవినీతి చర్యల ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉంటే గౌతమ్‌పై ఈ నింద ఉండేది కాదు. పరిపాలన పరంగా నా పని నేను చేసుకుం టూ వెళ్లుతున్నాను అనే ఆలోచనే తప్ప లబ్దిదా రుల నుంచి ముడుపులు అందుకుంటున్న విష యాన్ని తమకు తెలియనట్లుగా వ్యవహరించారు.... దీం తో పరిపాలన పరంగా పేరున్నప్పటికి అవినీతిని నిరోదిం చ డంలో విఫలమయ్యారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

- పోస్టింగ్ ఇవ్వని ప్రభుత్వం
- కొత్త కలెక్టర్‌గా ముజామిల్‌ఖాన్
- పరిపాలనలో తన మార్క్ చూపిన గౌతమ్
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గినట్టు విమర్శలు
- దళితబంధులో మితిమీరిన బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు

ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌత మ్ శనివారం బదిలీ అయ్యారు. అతని స్థానంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్ ఖమ్మంజిల్లా కలెక ్టర్‌గా రానున్నారు. కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో పాటు ఖమ్మం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా ఉద్యోగన్నతి లభిం చింది. ఖమ్మం అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న సత్య ప్రసాద్‌ను జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కాగా జిల్లా కలెక్టర్‌గా విపి గౌతమ్2021 జూలై 20న జిల్లాకు వచ్చారు. ప్రస్తుతం బదిలీ



నూతన కలెక్టర్ ముజామిల్‌ఖాన్

అయినా పోస్టింగ్ మాత్రం ఎక్కడా ఇవ్వలేదు. పరిపాలనాదక్షునిగా

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన
# కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్



2వ పేజీలో...

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్15 - ప్రభాతవార్త:**
జిల్లా నూతన కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్‌ను నియమితులైయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐఏఎస్‌ల బదిలీల్లో కామారెడ్డి కలెక్టర్‌గా బాద్యతలను నిర్వహిస్తున్న జితేష్ వి పాటిల్ జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల స్థానంలో ఆయన బాద్యతలను స్వీకరించనున్నారు. మహారాష్ట్రకు చెందిన జితేష్ అక్కడే సివిల్‌ను ఇంజినీరింగ్‌ను పూర్తి చేశారు. ఢిల్లీలోని ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో అర్బన్ ప్లానింగ్‌పై మాస్టర్స్ చేశారు.

## అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో
# ఎదురుకాల్పులు


- -8 మంది మావోయిస్టులు మృతి
- -ఒక జవాన్ మృతి, ఇద్దరికి గాయాలు
- -భారీగా ఆయుధాలు స్వాధీనం

2వ పేజీలో...

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తుపాకీ చప్పుళ్ళతో దద్దరిల్లుతోంది. ఒకప్పుడు అబూజ్‌మడ్ ప్రాంతం అనేది ఒకటి ఉందని బాహ్య ప్రపంచానికి సైతం తెలియదు. గుగూల్ మ్యాచ్‌కు చిక్కని ఈప్రాంతం మావోయిస్టులకు కంచుకోట. అటువంటి

# నేడు రేడియో పుట్టిన రోజు

## తెలుగు ప్రసారాలకు 86 ఏళ్ళు



8వ పేజీలో...

అశ్వారావుపేట-ప్రభాతవార్త:



- -వడివడిగా సాగుతున్న కసరత్తులు
- -త్వరలో ఉమ్మడి పార్టీల సమావేశం
- -ఉభయ ఖమ్మం జిల్లా నుంచే శంఖారావం
- -స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి

2వ పేజీలో...

## ఖమ్మం ఖిల్లాపై..
# కూటమి కన్ను!

### తెలంగాణలోకి కూటమి రంగ ప్రవేశం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికల్లో అదరగొట్టిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి



# కలెక్టర్ విపి గౌతమ్ బదిలీ

**(మొదటి పేజీ తరువాయి..)**

పేరున్న కలెక్టర్ విపి గౌతమ్ పాలనలో తన మార్క్‌తో స్వభావరిత్యా ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిగా గుర్తింపు ఉంది. పాలనపరంగా మంచి మార్కులు పొందినప్పటికి రాజకీయ ఒత్తిళ్లకుతలొగ్గారన్న విమర్శలు ఎదుర్కొన్నారు.

**- ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన కలెక్టర్ గౌతమ్**

ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో స్పందించి పరిష్కరించిన కలెక్టర్ విపిగౌతమ్ ముఖ్యంగా గ్రీవెన్స్‌లో అందిన ఫిర్యాదులను కంప్యూటరైజ్ చేయించి ఆయా సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపేవారు. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తక్షణ మే స్పందించి అధికారిగా గుర్తింపు పొందారు. ధరణి సమస్యలపై పట్టుపట్టి పరిష్కరించారు. అన్ని నియో జకవర్గాల్లోని కేంద్రాల్లో గ్రీవెన్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. కార్యనిర్వహణలో అధికారులను పరుగులు పెట్టించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారు. పరిపాలనలో కలెక్టర్ విపి.గౌతమ్ వేగాన్ని అందుకోలేని వారు కొందరు ఇతనంటే కొంత అయిష్టంగా ఉండేవారన్న చర్చ ఉంది. శాసనసభ, పార్లమెంటు, రెండు సార్లు ఎమ్మెల్సీ తదితర ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.

**- మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లిన అవినీతి**

వాస్తవానికి ముక్కుసూటి తనంతో పాలన సాగించే కలెక్టర్ నాటి బీఆర్ఎస్ నాయకులు మంత్రి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గాల్సి వచ్చిందని, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు తీవ్రంగా ఉండేవన్న చర్చ జరిగింది. దళితబంధు పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లాకు 4100 యూనిట్లు ఎస్సీలకు మంజూరు కాగా దాదాపు అన్ని నియోజకవర్గాలోనూ నాటి అధికార పార్టీ నాయకుల అక్రమాలతో అవినీతి తాండవించింది. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు దళితుల దగ్గర ఒక్కో యూనిట్‌కు రూ.3లక్షల వరకూ వసూలు చేసినట్లు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే నేరుగా అనేక ఫిర్యాదులు అందాయి. దీనిపై నాటి సీఎంగా ఉన్న కేసీఆర్ స్వయంగా ప్రకటించడం ఖమ్మం జిల్లాలో దళితబంధు అక్రమాలను స్పష్టం చేసింది. రూ.25కోట్లతో నిర్మించిన ఖమ్మంనూతన బస్టాండ్‌కు తొలుత ఓ కాంట్రాక్టర్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినా అతన్ని బెదిరించి వెళ్లగొట్టి ఓ మాజీ మంత్రి అనుచరులతో నాణ్యత లేని నిర్మాణాన్ని చేపట్టినారు. దీంతో ప్రస్తుతం వానొస్తే వలవల గాలొస్తే గలగల అన్నట్టుగా కొత్త బస్టాండ్ తీరుగా మారింది. ఇంత పెద్ద అవినీతి బయటికి వచ్చినా బస్టాండ్ నిర్మాణ అవకతవకలపై ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి బనాయించినా కలెక్టర్ స్పందించలేదన్న విమర్శలున్నాయి. బస్టాండ్ మాదిరిగానే రూ.20కోట్ల వ్యయంతో నిర్మించిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ భవనం కూడా నాణ్యత లేకుండా పోయింది. ఇది కూడా చిన్నపాటి వర్షానికి తడిసిపోయే పరిస్థితులు ఉన్నా కలెక్టర్ అంతగా పట్టించుకున్న దాఖలాల్లేవని విమర్శలున్నాయి.

# ఖమ్మం ఖిల్లాపై కూటమి కన్ను ...!

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలంగాణ గడ్డపై కూడా దుంకేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాజకీయ చైతన్య జిల్లాగా పేరుగాంచిన ఉభయ ఖమ్మం జిల్లా నుంచే సమరశంఖారావం పూరించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు వినికిడి. త్వరలోనే ఈ ఉమ్మడి పార్టీల సమావేశం హైద్రాబాద్ వేదికగా జరగనున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నుంచే కూటమి కదలికలు గ్రామాల్లోని చొచ్చుకుని పోయేలా మాస్టర్ ప్లాన్ అమలవుతోందని విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీ పెద్దన్న పాత్రగా పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా అడుగులు పడనున్నట్లు ఇందుకు ఇదే సరైన సమయం అని ఆయా పార్టీల అగ్రనేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను అణగతొక్కి చాపకింద నీరులా తెలంగాణలోకి చొచ్చుకుని వచ్చి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రాలోలా కూటమి జెండా తెలంగాణలో ఎగురవేసేలా పక్కా స్కెచ్ రూపొందుతోందని సమాచారం.

**-తెలంగాణలోకి కూటమి రంగ ప్రవేశం**

ఇటీవల జరిగిన ఆంధ్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అక్కడ దుమ్ము రేపిన విషయం విధితమే. కళ్ళు బైర్లు కమ్మేలా ప్రత్యర్థి పార్టీలకు ఈ కూటమి విజయ ధుందుభి మోగించింది. 175 అసెంబ్లీ స్థానాలకు 164 స్థానాలు ఈ కూటమి సాధించడం తెలిసిందే. ఎంపీ స్థానాలను కూడా అత్యధికం ఈ కూటమే కైవసం చేసుకుంది. దేశ స్థాయిలోనే టీడీపీ, జనసేనలు చక్రం తిప్పే పరిస్థితికి ఈ రెండు పార్టీలు చేరుకున్నాయి. ఇదే ఊపును కొనసాగిస్తూ తెలంగాణలో కూడా చొచ్చుకుని పోవాలని ఆయా పార్టీలు సమాలోచనలు చేస్తున్నట్లు వినికిడి. బీజేపీ సాకారంతో తెలంగాణలో కూటమిని బలోపేతం చేసి లబ్ధి పొందేలా మాస్టర్ ప్లాన్ రూపొందుతున్నట్లు సమాచారం. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సగం ఎంపీ స్థానాలు బీజేపీ కైవసం చేసుకున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఈ మూడు పార్టీలు కలిస్తే తెలంగాణలో జైత్ర యాత్ర కొనసాగించవచ్చు అన్న ఆలోచనతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ పరిస్థితి ఏ మాత్రం బాగోలేకపోవడంతో దీనిని తమకు అవకాశంగా మార్చుకోవాలని, కూటమి చక్రం తిప్పేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా త్వరలో హైద్రాబాద్ వేదికగా కూటమి సమావేశం జరగనుందని తెలుస్తోంది. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన పార్టీలకు సంబంధించి నేతలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు సమాచారం. త్వరలోనే ఆయా పార్టీల తెలంగాణ కమిటీలను కూడా వేసేందుకు సన్నాహాలు జరగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో టీడీపీ తెలంగాణలో బలంగా ఉన్న విషయం విధితమే. అనంతరం జరిగిన పరిణామాలతో పార్టీ నేతలు ఇతర పార్టీలోకి వలసలు వెళ్ళారు. పార్టీ క్యాడర్ మాత్రం అలాగే ఉందని మళ్ళీ పార్టీ నేతలు తిరిగి సొంత గూటికి వచ్చేలా పావులు కదపాలని కూడా ఆ పార్టీ సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. జనసేనకు కూడా ఆదరణ బాగానే ఉందని, దీనిని కూడా తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఇదే చక్కని అవకాశం అని ఆ పార్టీ కూడా భావిస్తున్నట్లు సమాచారం. టీడీపీ, జనసేనలు కలిస్తే బీజేపీ కూడా ఇక్కడ చక్రం తిప్పే అవకాశం ఉందని, ఈ క్రమంలో మూడు పార్టీలు కలిసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గీటు రాయిగా లబ్ధి పొందాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే దానికి శ్రీకారం చుట్టాలని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లోకి కూటమిని తీసుకుని వెళ్ళి పార్టీలను బలోపేతం చేసి లబ్ధి పొందేలా స్కెచ్ రూపొందుతున్నట్లు తెలుస్తోంది.

**-ఉభయ ఖమ్మం జిల్లా నుంచే శంఖారావం**

ఉభయ ఖమ్మం జిల్లా రాజకీయ చైతన్యానికి పేరుగాంచింది. గతంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో టీడీపీ జైత్రయాత్రను కొనసాగించింది. ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. ఆ తరువాత బీఆర్ఎస్ దాటికి టీడీపీ విలవిలలాడింది. టీడీపీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి వలసలు చోటుచేసుకున్నాయి. దీంతో టీడీపీ ఈ ప్రాంతంలో నష్టపోయింది. అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడం కమ్యూనిస్టులు కూడా భారీగా నష్టపోయిన నేపథ్యంలో ఈ ఉభయ జిల్లాలపై దృష్టి సారించి ఇక్కడి నుంచే సమరశంఖారావాన్ని పూరించాలని టీడీపీ భావిస్తున్నట్లు వినికిడి. జనసేనకు సంబంధించిన అభిమానులు కూడా భారీగానే ఉన్నారు. హైద్రాబాద్ వేదికగా జరిగే సమావేశంలో ఈ ఉభయ జిల్లాల నుంచి భారీగా పూర్వ టీడీపీ నేతలను, వైసీపీ,బీజేపీ నేతలను రప్పించి ఈ జిల్లా నుంచే వడివడిగా అడుగులు వేసి ఇతర జిల్లాల్లో కూడా ప్రవేశించి కూటమి విస్తరణకు చర్యలు చేపట్టాలని ఆయా పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు

**-నేడు స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, ఎస్‌జీటీల పదోన్నతులు**

*నడిగూడెం,జూన్15, ప్రభాతవార్త :*

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నెల 8 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతుల కోసం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారు. వెబ్ఆప్షన్‌లు ఇచ్చారు. సీనియార్టీ ప్రకారం 102 మంది స్కూల్ అసిస్టెంట్‌లకు గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతి లభించింది. జిల్లాలో జీహెచ్ఎం ఖాళీలు 102 ఉన్నట్లుగా జిల్లా విద్యాశాఖాధికారులు రీజినల్ జాయింట్ డైరెక్టర్‌కు పంపారు. పదోన్నతులకు దరఖాస్తులు చేసుకున్న స్కూల్ అసిసెనంట్‌లు 66 మందికి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతి లభించింది. 36 జీహెచ్ఎంలు ఇతర జిల్లాల నుంచి సూర్యాపేట జిల్లాకు పదోన్నతిపై వచ్చారు. బాధ్యతలు కూడా స్వీకరించారు. జిల్లాలో 2739 మంది ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్‌ల ప్రమోషన్‌లు, బదిలీల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. 66 మంది ఎస్ఏలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. నేడు స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు, ఎస్‌జీటీల ప్రమోషన్‌ల ప్రక్రియను ప్రారంభిస్తున్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్

**(మొదటి పేజీ తరువాయి..)**

2009లో యూపీఎస్సీ పరీక్షను క్లియర్ చేసి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. 2016లో రాష్ట్ర కేడర్‌కు నియమితులైయ్యారు. తెలంగాణ, మహారాష్ట్రలో పలు హోదాల్లో కీలక బాధ్యతలను నిర్వహించారు. కరీంనగర్‌జిల్లా జాయింట్ కలెక్టర్ బాధ్యతల తరువాత కామారెడ్డిజిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా మంగళవారం బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉందని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి. గతేడాది జూలై 15న బాధ్యతలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లాలో శాసనసభ, పార్లమెంట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో సమర్థవంతంగా వ్యవహారించారు.

## అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కంచుకోటలోకి భద్రతా బలగాలు చొచ్చుకుపోతున్నాయి. గడిచిన మూడు నెలల వ్యవధిలో దండకారణంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతుండగా అధిక భాగం అబూజ్‌మడ్ ప్రాంతంలో జరగడం గమనార్హం. బీజాపూర్, దంతెవాడ, నారాయణపూర్ జిల్లాలో సరిహద్దు ప్రాంతాలలోనే అబూజ్‌మడ్ నిలయమైంది. మావోయిస్టుల కోటలోకి భద్రతా బలగాలు చొచ్చుకుపోవడంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల అనంతరం పోలీసులు తనిఖీలు చేపట్టగా 8 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. అదేవిధంగా ఇన్‌సాస్ రైఫిల్, 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్, సహా మందుగుండు సామాగ్రి, ఇతర నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక జవాన్ మృతిచెందగా మరో ఇద్దరు జవాన్‌లు గాయాలపాలయ్యారని పోలీసులు తెలియజేశారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

*నడిగూడెం,జూన్15, ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్వే కొనసాగుతుంది. శనివారం మండలంలోని సిరిపురం, వల్లాపురం, నడిగూడెం, తదితర గ్రామాల్లో అధికారులు సర్వే చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి మంచినీటి ట్యాపులను పరిశీలించి నీరు వస్తుందా ... అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా త్రాగునీటి సమస్యపై ఆరా తీశారు. పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరఘునాధ స్వామి వారి మాసకళ్యాణం

*అనంతగిరి,జూన్15, ప్రభాతవార్త :*

అనంతగిరి మండల కేంద్రంలోని పురాతన సుప్రిద్ధ శ్రీ రఘునాధ స్వామి ఆలయంలో ప్రతి మాసము నిర్వహిస్తున్న మాస కళ్యాణోత్సవం శనివారం నిర్వహించడం జరిగింది. కొండపల్లి కిషన్ రావు- రాణి దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి వాసు, కక్కిరేణి రామారావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శంబిరెడ్డి, ఓరుగంటి రమేష్, గరిడేపల్లి ఉపేందర్, అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవ చార్యులు, అఖిల్ కుమార చార్యులు పాల్గొన్నారు.

## కల్నల్ సంతోషబాబు త్యాగం చిరస్మరణీయం

**కోదాడ,జూన్15, ప్రభాతవార్త :** దేశం కోసం కల్నల్ సంతోషబాబు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఐవి, వాసవి క్లబ్ బాధ్యులు పేర్కొన్నారు. శనివారం సంతోష్ బాబు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వరనంయలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు కల్నల్ సంతోషబాబు అని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఒ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగనీ ప్రసాద్, పిఆర్‌వో ఎస్.రమేష్, వై.ఉపేందర్, నాగ సైదులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి అనంత చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటి భరత్ చంద్ర, కే.వెంకన్న, బి.సైదులు, వెంకట లక్ష్మీనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా లారీలు ఢీ-ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

## లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ స్థానికుల సహాయంతో వ్యక్తిని బయటకు లాగిన సిఐ భారీగా ట్రాఫిక్ జామ్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో శనివారం తెల్లవారుజామున ఎదురెదురుగా రెండు లారీలు ఢీ కొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న వ్యక్తిని సిఐ జితేందర్ రెడ్డి స్థానికుల సహకారంతో బయటకు తీసి వైద్యశాలకు పంపించి ప్రాణాలు కాపాడారు. మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీ కనకకదుర్గమ్మ ఆలయ సమీపంలో



తెల్లవారుజామున రెండు లారీలు వేగంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు లారీలు ముందుభాగాలు నుజ్జు నుజ్జు కాగా ఒకరు ఒక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి క్యాబిన్‌లో ఇరుక్కుపోగా సంఘటనా స్థలానికి



చేరుకున్న సిఐ జితేందర్‌రెడ్డి స్థానికుల సహకారంలో ఆ వ్యక్తిని బయటకు తీసి వైద్యశాలకు తరలించారు. రెండు లారీలు ఢీ కొన్న క్రమంలో వాహనాలు ప్రధాన రహదారిపై భారీగా నిలిచిపోయాయి. హుటాహుటీన వాహనాలను పక్కకు తొలగింప జేసి పోలీస్‌లు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## హైద్రాబాద్‌లో దుమ్ముగూడెం యువకుడు మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డిసాయిరాహుల్ (23) అనే యువకుడు హైద్రాబాద్‌లో ఫుడ్ పాయిజన్‌తో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. మృతుడు రాహుల్ మరికొంతమంది మిత్రులు కలిసి హైద్రాబాద్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. ఈ క్రమంలో గత నాలుగు రోజుల క్రితం రాహుల్ ఒక హోటల్‌లో ఆహారం తీసుకోగా అతనికి ఫుడ్ పాయిజన్ అయ్యి విపరీతమైన కడుపు నొప్పిరాగా సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు హైద్రాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించారు. కడుపు నొప్పి తగ్గినట్టే తగ్గి మరలారావడంతో అతని ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. అందరితో కలిసి మెలిసి ఉండే యువకుడు అకాల మృతిచెందడం పట్ల దుమ్ముగూడెం గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని శనివారం సాయంత్రం దుమ్ముగూడెం తీసుకుని వచ్చారు. దీంతో అనేకమంది గ్రామస్తులు, బంధువులు, రాహూల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## శ్రీవేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శనివారం విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అర్చకస్వాములు ఉదయమే ఆలయ తలుపులు తెరిపి సుప్రభాతం, మూలవరులకు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు గోత్రనామార్చన వారు తీసుకువచ్చిన పుష్పాలతో, ఫలాలతో శ్రీస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులందరికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ బదిలీ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం భద్రాచలంలో ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్‌జైన్ శనివారం బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో పలువురు ఐఏఎస్ అధికారులు, ప్రముఖులు ప్రతీక్‌జైన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐటిడిఏ పీవో విధులు నిర్వర్తించిన కాలంలో గిరిజన సమస్యలను నూరు శాతం పరిష్కార దిశగా కృషి చేయడంలో సఫలీకృతం అయ్యారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ తన మార్క్ చూపించి జిల్లా ప్రజల మన్ననలు పొందాలని పలువురు ఆకాంక్షించారు.

## మణుగూరు వాసికు దక్కిన అరుదైన గౌరవం



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మహానంది పురస్కారాలు -2023 -2024 వేడుకలను రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. మ్యారేజ్ బ్యూరోలో విశిష్ట సేవలు అందించిన వారికి మహానంది పురస్కారానికి ఎంపిక చేయగా అందులో మణుగూరుకు చెందిన మేడిపల్లి కల్పన ఉండడం విశేషం. విశ్వబ్రాహ్మణ మ్యారేజ్ బ్యూరోను నిర్వహిస్తున్న కల్పన, సత్యనారాయణచారి దంపతులు తెలంగాణలో విశ్వబ్రాహ్మణులకు సంబంధించిన వారికి వివాహ సంబంధాలు కుదుర్చుట వలన అత్యున్నతమైన బంగారు మహానంది పురస్కారం అందుకున్నారు. ప్రముఖులు దైవజ్ఞశర్మ, ఆర్.కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎల్.రమణ, మాజీ ఎంపీ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ కృష్ణమోహన్, సినీ హీరో సుమన్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె రవికుమార్‌గౌడ్‌లు ఈ పురస్కారాలను అందజేశారు. దీంతో మణుగూరు పట్టణ వాసులు కల్పన, సత్యనారాయణచారి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

*దుగ్గొండి, జూన్ 15, ప్రభాతవార్త*

చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాదులు దరిచేరని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్, భరత్‌కుమార్ అన్నారు. తొగరురామయ్యపల్లి, బొబ్బిరోనిపల్లి, నారాయణతండా గ్రామాల్లో శనివారం చిన్నపిల్లల టీకాలను పరిశీలించారు. 0 నుండి 2 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయిస్తే కోరింత దగ్గు దనుర్వాతం, నీల్ల విరోచనాలు, న్యూమోనియా, మెదడువాపు వ్యాదులు రావన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

*పినపాక, జూన్ 15, ప్రభాతవార్త*



విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన మద్దెల వెంకట రమణ (47) తన నివాసంలో మంచినీటి కోసం ఏర్పాటు చేసిన మోటారుకు అమర్చిన వైర్లు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురైంది. అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని స్థానికులు 108 ద్వారా పినపాక పిహెచ్‌సికి తరలించారు. వైద్యురాలు దుర్గాభవాని పరిశీలించి మహిళ మృతి చెందినట్టు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మణుగూరు తరలించారు.

## చర్లలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి భట్టికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్ల మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యశాలలో పాలు, పండ్లు పంపిణీ చేవారు. రక్తదాన శిభిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పర్టీ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవి, ఎంపీటసీలు సీత, పద్మ, సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, విజయ్‌నాయుడు, పుల్లారావు, సోడె చలపతి, నల్లపు శేషగిరి, ఇర్పా శ్రీను, సుందరి సురేష్, భాస్కర్‌రావు, రామకృష్ణ, సతీష్, ఎస్సీసెల్ నాయకులు సాల్మన్‌రాజ్, వరప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాము, పండు, విద్యాసాగర్, హరిబాబు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజుపేట కాలనీలో డ్రైనేజీ, పలు సమస్యలపై మాజీ ఎంపీటీసీ జ్యోతి ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేసే వెంటనే పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీకి సేవ చేయడం బాధ్యతగా భావించాలి

-అడ్వకేట్ సతీష్ ద్వారా అభివృద్ధి పనులకు నిధులు

-వెంకటాద్రి సీవీకే రావు సేవలు భేష్

-కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయండి

-ఈ ప్రాంత అభివృద్ధికు ఎమ్మెల్యే కృషి చేయాలి

-కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు కే.వీ.పీ.రామచంద్రరావు

చర్ల, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతానికి సేవ చేయడం బాధ్యతగా తీసుకోవాలని అడ్వకేట్ సతీష్ ద్వారా ఈ ప్రాంతానికి ఎంతో కొంత సేవ చేసే అవకాశం నాకు వచ్చిందని కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు మాజీ రాజ్యసభ సభ్యుడు కే.వీ.పీ.రామచంద్రరావు అన్నారు. హై కోర్టు అడ్వకేట్ సీహెచ్ సతీష్‌కుమార్ స్వగృహానికి ప్రత్యేకంగా వచ్చిన ఆయన మొదట గతంలో తన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. స్థానిక గ్రంధాలయం ఆవరణలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు తామరపత్ర గ్రహిత చింతలచెర్వు వెంకటాద్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకుని కాంగ్రెస్ శ్రేణులతో ముచ్చటించారు. అనంతరం



ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి మంచి అవకాశం ఉందని, ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే, ఇతర పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో కలిసి ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి పాటుపడాలని అన్నారు. ఈ ప్రాంతం సమస్యల పరిస్కారానికి తన వంతు కృషి చేస్తానని అనానఱ్రు. ఈ సబలో అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, అడ్వకేట్ సతీష్‌కుమార్, పీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, జడ్పీటీసీ ఇర్ప శాంత, మురళీ, రౌతు నరసింహారావు, కేవీకే రాజా, ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, మదకం పద్మ, దినసరపు సంజీవరెడ్డి, భద్రం, కాపుల కృష్ణ, సీ.వీ.రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకు చిత్రం

-మండుటెండలో చండి బిడ్డతో

చర్ల ప్రభాతవార్త:



నడినెత్తిన భానుడి భగభగలు నెత్తిన బరువైన మూట సంకలో చంటి బిడ్డతో ఓ ఆదివాసీ గిరిజన మహిళ జీవన క్రమంలో భాగంగా మారుమూల ఆదివాసీ గ్రామం అయిన కొరకట్ పాడు నుండి ఇప్పబద్ద మూటను నెత్తిన పెట్టుకొని సుమారు పది కిలోమీటర్ల దూరం ప్రాంతం అయిన దానవాయిపేట గ్రామంలో ఉన్న గానుగ మిల్‌కు నూనె ఆడించేందుకు వెళ్తున్న క్రమంలో తీసిన ఛాయాచిత్రం....

## గురుదేవ విద్యాలయంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం


చర్ల ప్రభాతవార్త:

శనివారం చర్ల గురుదేవ్ విద్యాలయంలో నీట్‌లో 620 మార్కులు సాధించిన పి.ఆకాష్, జేఈఈ మెయిన్స్‌లో 4113 ర్యాంక్ సాధించిన టీ.భవ్య శ్రీ తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం, వారి పిల్లలచే పాద పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆకాష్, భవ్యలను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్‌జివి ప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్లు ఐన ఎం.వి.సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు వర్మ, ఎస్ఐ సూరి, ఎస్ఐ నర్సిరెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు హెచ్‌డీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. పట్టుదలతో ఆత్మస్థైర్యంతో చక్కటి ఫలితాలను సాధించిన పిల్లలను అభినందించారు. వారి తల్లిదండ్రులను, వారి పడిన కష్టాన్ని కొనియాడారు. ఆకాష్, భవ్యలు ఉన్నత శిఖరాలను అందుకోవాలని, అందరికీ ఆదర్శ ప్రాయులు అవ్వాలని దీవించారు. పిల్లలిద్దరినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## బక్రీద్ పండుగను ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సోమవారం జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలందరు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ఇదేవిదంగా వధ ఇచ్చే పశువులను తరలించేముందు జాగ్రత్తలు పాటించి కొనుగోలు రహదారి పత్రాలను తీసుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలగుకుండా ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటకలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలోని మూడు మున్సిపల్, 23 మండలాల పరిధిలోని కబ్రస్తాన్ ఈద్గాలలో మజీద్‌లలో పరిశుభ్రత శానిటేషన్, ఎలక్ట్రిసిటీ వాటర్, కుర్బానీ జీవాల కళాబైరాల తరలిచేందుకు ట్రాన్స్‌ర్టేషన్, నమాజ్ వేళల్లో రాత్రి వేళల్లో లా అండ్ ఆర్డర్ గురికాకుండా కొన్ని మత విద్వేషాలు కలిగి దుష్టశక్తుల నుంచి లా అండ్ ఆర్డర్ కాపాడాలని, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

## ప్రైవేటు బస్సులు వివిద రకాల వాహనాల తనిఖీలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీటీవో, భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్‌రావు, మొరంపల్లి బంజర గ్రామంలో శనివారం క్షేత్రస్థాయిలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. స్కూల్ బస్సులలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా నిబంధనలకు అనుగుణంగా ఫిట్నెస్‌తో కలిగి ఉండాలని పాఠశాలల, కళాశాలల యజమానులను హెచ్చరించారు. అలాగే స్కూల్ బస్సు నడిపే డ్రైవర్ ఖచ్చితంగా లైసెన్స్ ఉండాలని నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అన్ని రకాల వాహనాలు తనిఖీలు చేసి సరైన పత్రాలు ఉన్నాయా లేవా ఇన్సూరెన్స్ తదితర పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

రాబోయే వర్షాకాలం నందు సీజనల్ వ్యాధులు, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై మండల స్థాయి అధికారులతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నంద మొరంపల్లి బంజర పీహెచ్‌సీ వైద్యురాలు లక్ష్మీసాహితి అధ్యక్షతన శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో దోమల నివారణకు పరసరాలన పరిశుభ్రంగా శానిటేషన్, యాంటీ లార్వా కార్యక్రమాలు, డ్రైనేజీ శుభ్రపరుచట నీరు నిల్వ లేకుండా చూసుకోవడం, విధిగా బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీల ద్వారా గ్రామస్థాయిలో పంచాయతీ స్థాయిలో పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు యూనిట్ లీడర్‌లు అందరూ కలిసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల నందు ఒకటి నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లందరికి ఒక టాబ్లెట్ మింగించడం జరుగుతుందని, ఐసీడీఎస్, సీడీపీవో మండల విద్యాశాఖ అధికారి పరిదిలో గల అంగన్‌వాడీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను సహకరించాలని కోరారు. ఈక ఆర్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, ఐసీడీఎస్ సీడీపీవో ప్రమీల, ఏపీఎం నాగార్జున, సీహెచ్‌వో సోమల, హెచ్‌ఈవో రవి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రశంసించిన ఎమ్మెల్యే, కలెక్టర్

చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా లు ప్రశంసించారు. వార్షిక పరీక్షల్లో ఎంపీసీ ద్వితియ సంవత్సరంలో 978/1000 మార్కులు సాధించి యు. అజయ్ జిల్లా టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 463/470 మార్కులు సాధించి జి మాధురి జిల్లా టాపర్లుగా నిలిచారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో శనివారం విద్యార్థులను, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందిని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణ రావులు ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యా బోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నూరి మధుకర్ జన్మదిన వేడుకలు

గణపురం, జూన్ 15, ప్రభాతవార్త

మండలంలోనిద చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో అర్టిజన్ కార్మికుడిగా పనిచేస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్పేర్ అసోషియేషన్ రిజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి మధూకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తోటి ఆర్టిజన్ కార్మికులు, ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు ఏడిఈ కాటం రవి, డిఈ శ్రీధర్, కందికొప్పుల రాజ్‌కుమార్, భాస్కర్, ఎఈ కందికొప్పుల అనిల్ కుమార్, ఎలకంటి రఘోతం రెడ్డి, శ్రీధర్, విక్రమ్ తోటి ఉద్యోగులు మోరెకుమార్, చిలువేరు మల్లయ్య, కోడేపాక రత్నాకర్, ఇనుగాల కుమార్, బొమ్మకంటి రాజేందర్ నారదాసు కృష్ణ, పొన్నాల తిరుపతి మోరే సంపత్ అల్లూరి సంపత్, జక్కు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



మధిరరూరల్, జూన్ 15, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మధిర అంబేద్కర్ సెంటర్లో మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి సుధాకర్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, షేక్.జాకీర్‌హుస్సేన్, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, పారుపల్లి విజయ్‌కుమార్, ముువ్వా వెంకయ్యబాబు, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, బుజ్జిబాబు, గట్టిగుండె క్రాంతి, దానయ్య, శ్రీను, మస్తాన్, గద్దల శివకృష్ణ తదితరులు



పాల్గొన్నారు. అలాగే 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లాది వాసు, కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, గద్దల నాని, మిరియాల రమణగుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, దారా బాలరాజు, యన్నం కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, కర్నాటి మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి రవికుమార్, దెందుకూరు సొసైటీ అధ్యక్షుడు కోట వెంకటకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, షేక్.జాకీర్‌హుస్సేన్, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, పారుపల్లి విజయ్‌కుమార్, ముువ్వా వెంకయ్యబాబు, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, రంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే మునిసిపాలిటీ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ కోనా చరిత ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా, మొండితోక సుధాకర్, పల్లపోతు ప్రసాదరావు, మాగం ప్రసాద్, దేవిశెట్టి రంగారావు, పారుపల్లి



ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, రంగా శ్రీనివాసరావు, బిట్రా ఉద్దండయ్య, పగిడిపల్లి దేవిడ్, పుల్లూరి బాబు, చిరపంగి ఆశీర్వాదం, శ్యామ్, రెడపంగి కృష్ణ, గద్దల నాగరాజు, కట్కూరి రఘు, పల్లెపోగు



రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మదర్ థెరిస్సా సేవసదనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



విజయ్, దేవిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు స్ప్రే



మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 15 : మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని టీడబ్ల్యూయూఆర్‌జేసీ హాస్టల్‌తో పాటు ఐదు స్పెషల్ హైరిస్క్ గ్రామాల్లో శుక్రవారం దోమల మందు స్ప్రే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ప్రిన్సిపాల్ పద్మావతి, రాంప్రసాద్, ఉమేష్, సుమ, రవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం నిర్ణయం హర్షణీయం

గుండాల (ప్రభాతవార్త) : గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని గుండాల మండలం గ్రామీణ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మారోజు సోమలింగాచారి, సీఎం రేవంత్ రెడ్డి, గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇస్తానని, ట్రైనింగ్ కూడా పూర్తి చేయిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చినందుకు, దీనికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, గుండాల మండలం గ్రామీణ వైద్యుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ధార సైదులు, గ్రామీణ ఐద్యులు రమేష్, పాల్గొన్నారు.

## సెమీస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

### - జీఎం(సివిల్)కు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి



మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 15 : సింగరేణి వ్యాప్తంగా కోల్‌హాండ్లింగ్ ప్లాంటుల్లో పనిచేస్తున్న బెల్ట్‌క్లీనింగ్ కాంట్రాక్టుకార్మికులను సెమీస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ.నాసర్‌పాష శనివారం కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం(సివిల్) సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఇఫ్టూ అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, బెల్ట్‌క్లీనింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ క్రాంతి కుమార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## గిరిజన సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు జయప్రదం చేయండి



బోనకల్, జూన్ 15, (ప్రభాతవార్త) గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఈనెల 20న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ తరగతుల జయప్రదానికి అందరూ సహకరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతులు నాయక్ కోరారు. బోనకల్‌లోని సంఘం మండల సమావేశం గుగులోత్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు గిరిజన మహిళలపై వేధింపులు అత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వాటిని నియంత్రించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. పోడు రైతులపై అటవీశాఖ అధికారులు దాడులు, దౌర్జన్యాలతో గిరిజన రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు అండగా ఉంటానన్న మాటకు నిలబడాలన్నారు. లేని పక్షంలో పోరాటాలు తప్పవని అన్నారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్ పోరాటాల రూప కల్పన కోసం వైరాలో జరిగే రాజకీయ శిక్షణా తరగతులు భవిష్యత్ కర్తవ్యాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. శిక్షణా తరగతుల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్, కేంద్ర నాయకులు భూక్యా వీరభద్రం హాజరవుతారని తెలిపారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం



మధిరరూరల్, జూన్ 15, (ప్రభాతవార్త): ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వతేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1నుంచి 19సంవత్సరాల్లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలను ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, ఏఎన్‌ఎంల ద్వారా వేయించటం జరుగుతుందన్నారు. అనారోగ్యంతో ఉన్న పిల్లలకు ఇవ్వకూడదన్నారు. వైద్యుల సూచనల మేరకు ఇవ్వాలన్నారు. ఈనెల 20వతేదీన తీసుకున్న పిల్లలకు మరలా 28వతేదీన ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సత్యవతి, సుజాత, ఎల్‌హెచ్‌పీ ఐశ్వర్య, జోత్స్న, మునిసిపల్ అధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు భాస్కర్‌రావు, లంకా కొండయ్య పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

మహబూబాబాద్,జూన్15,(ప్రభాతవార్త

గత 18నెలల గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించాలని జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్లు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట జిపి కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక నెలల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించకపోవటంతో తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా




సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. అనంతరం డిపివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, అప్పిరెడ్డి, సుధా కర్, వెరాయిసన్డిన్, లతీఫ్, వెంకన్న, యాక య్య, జాన్మి యా, కనకలక్ష్మి, శిరీష, చంద్రకళ, వెంకటేశ్వర్లు, సురేష్, వీరన్న, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

మరిపెడ,జూన్15,(ప్రభాతవార్త



వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతున్నాయన్నారు. మురుగు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. భోజనం చేసే ముందు సబ్బుతో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. దగ్గు, జలుబు వచ్చినట్లైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవాఖానలో సకల సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ సమస్యలకు చెక్

**-ప్రత్యేక దృష్టి సారించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**
**-ఐటీడీఏ అధికారులకు, ఎంపీడీసీఎల్ అధికారులకు పీవో అభినందనలు**
**-పీవోకు దుమ్ముగూడెం మండల వాసుల ధన్యవాదాల వెల్లువ**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

గిరిజన గ్రామాలలో అధికారిక పర్యటనలో భాగంగా కొన్ని నెలల క్రితం దుమ్ముగూడెం మండలం సింగవరం, ఎస్.లక్ష్మీపూర్ గ్రామాలలో పర్యటించిన సమయంలో గిరిజన రైతులు తమ గ్రామాలకు కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి తీసుకురాగా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని సింగవరం ఎస్.లక్ష్మీపురం గ్రామాలలో విద్యుత్ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించిన పనులను ఆయన పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రెండు గ్రామాల రైతులు కరెంటు సౌకర్యం లేక వాగు నీటిపైనే ఆధారపడి పంటలు పండించుకునేవారని, బావులు ఉన్న కరెంటు సౌకర్యం లేక డీజిల్‌తో మోటార్లు నడిపించుకునే వారని, ఖర్చు ఎక్కువ ఆదాయం తక్కువ రావడం వలన రైతులు నష్టపోతున్నారని నా దృష్టికి రావడంతో వెంటనే కరెంటు వారిని పిలిపించి ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం



కల్పించడానికి ప్రత్యేకమైన గ్రాఫ్ తయారు చేయించి ఎంపీడీసీఎల్ వారిని సంప్రదించి వారి ద్వారా సబ్సిడీని ఉపయోగించి ఆ రెండు గ్రామాలలోని 117 మంది రైతులకి విద్యుత్ సౌకర్యం కల్పించామని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ వారి సబ్సిడీతో కలుపుకొని ఐటీడీఏ సహకారంతో రూ.18లోలతో ఆ గ్రామాలకు విద్యుత్ సైకర్యం కల్పించి గిరిజ రైతుల బాధలను తీర్చడం జరిగిందని అన్నారు. ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పిండానికి ఎంపీడీసీ ఎల్ అధికారులకు తగు సూచనలు ఇస్తూ గ్రౌండ్ లెవెల్లో ఐటీడీఏ అగ్రికల్చర్ ఆఫీసర్‌కి మానిటరింగ్ చేస్తూ త్రీఫేస్ లైన్‌తో పాటు 25 కే.వి ట్రాన్స్‌ఫార్మర్లు 8 ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 11 కెవి కరెంట్ లైన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. కరెంటు రాగానే అశ్రద్ధ చేయకుండా సులభతరమైన పంటలు అనగా మొక్కజొన్న రాగులు, పల్లీలు, సజ్జలు, జొన్నలు వంటివి పంటలు పండించి అధిక లాభాలు గడించాలని, అలాగే మీ తోటి రైతులకు సహకారం అందించి వారిని కూడా వృద్ధిలోకి వచ్చేలా సహకరించాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం ఆ గ్రామంలోని రైతులు పిఒని, ఐటీడీఏ అధికారులకు, ఎంపీడీసీఎల్ అధికారులకు చిరు సత్కారం చేసి ఆనందం వ్యక్తం చేశారు. కోరిన వెంటనే ఆ రెండు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అహర్నిశలు పాటుపడిన విద్యుత్ అధికారులకు ఐటీడీఏ యూనిట్ అధికారులకు గ్రామ రైతుల సమక్షంలో పిఒ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీఒ పవర్ మునీర్ పాషా, కరెంటు డిఈ జీవన్ కుమార్, ఏడీ వేణు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ,జూన్15,(ప్రభాతవార్త



విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రజలు, జంతువుల ప్రాణాలను రక్షించేందుకు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్స వాలు నిర్వహిస్తున్నామని విద్యుత్‌శాఖ టెక్నికల్ డిఈ సునిత అన్నారు. శనివారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద నివారణ వారోత్స వాల్లో భాగంగా మరిపెడ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి, గాలివారిగూడెంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. దగ్గరల్లోగాని, మీ ఇంట్లో గాని, పొలాల వద్దగాని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను, తీగలను ముట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా బట్టలు ఆరేసే దండాలకు విద్యుత్ వైర్లు తగులకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. ఆరుబయట ఉన్న విద్యుత్ స్థంభాలను తాకవద్దని, పశువులను అన్‌స్థంబాలకు కట్టకూడదని, వర్షంలో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరికి వెళ్లవద్దన్నారు. మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడువకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్‌డివిజన్ ఏడిఈ లోకనాద్‌రెడ్డి, ఏఈ పావని, సబ్ ఇంజనీర్ మహమూద్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# శనిగపురంలో వనభోజనాలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్15,(ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం గ్రామస్తులు శనివారం వనభోజనాలుకు వెళ్లారు. గ్రామ శివారులో కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవితో సతీసమేతంగా శంకపక్రదారియై కొండపై వెలసిన వెంకటేశ్వర్లస్వామి భక్తుల కోర్కెలను తీర్చుతున్నాడన్నారు. ప్రతియేటా మృగశిర కార్తె రెండవ శనివారం నాడు గ్రామస్తులంతా కొండమీదకు వనభోజనాలకు వస్తారన్నారు. గ్రామమంతా ఐక్యమత్యంతో, పాడిపంటలు, సుఖసంతోషాలతో ఉండాలని వనభోజనాలకు రావడం జరుగుతుందన్నారు.

# బాలిక హత్యకు కారకులైన వారిని శిక్షించాలి

మహబూబాబాద్,జూన్15,(ప్రభాతవార్త

మియాపూర్‌లోని నడిగడ్డతండాలో 12ఏళ్ల మైనర్ బాలికపై హత్యాచారం చేసి హత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం ఎల్లంపేట శివారు లక్ష్మాతండాకు చెందిన బానోత్ నరేష్ కుటుంబం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లింది. తన కుమార్తె బి.వసంత(12) కిరాణ దుకాణికి వెళ్లింది. అప్పటి నుండి కనబడక పోవడంతో చుట్టుప్రక్కల వెతికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మైనర్ బాలిక అదృశ్యమైన ప్రదేశం నుండి 100మీటర్ల దూరంలోనే కాలిపోయిన ఆమె మృతదేహం లభ్యమైన ఇప్పటి వరకు పోలీసులు అనుమానితులను కూడా పట్టుకోలేదని ఆరోపించారు. సరైన సమయంలో పోలీసులు పట్టించుకుంటే ఇంత ఘోరం జరిగేది కాదన్నారు. ఇప్పటికైనా పూర్తి విచారణ చేపట్టి బాధితులను కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగిలాల్‌నాయక్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్ పాల్గొన్నారు.

# మండలానికి త్వరలో క్రీడా పాఠశాల

**విద్యార్థులకు ఉపయోగ పడేలా స్టడీ సర్కిల్ ఏర్పాటు**

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*దమ్మపేట, జూన్ 15 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలానికి త్వరలో క్రీడా పాఠశాల ఏర్పాటు కాబోతుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మందలపల్లి టి10 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ట్రైబెల్ వెల్ఫేర్ కళాశాలలో జరిగిన సభలో ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబెల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల నుండి ప్రతీ ఏడాది క్రీడాకారులు మంచి గుర్తింపు తెచ్చుకోవడం, అదే మాదిరి విద్యలో కూడా ప్రావిణ్యత కల్పించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దమ్మపేట మండలానికి ప్రభుత్వం ఒక స్పెషల్ గ్రేడ్ టీచర్‌ను కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో త్వరలో స్పోర్ట్స్ మానిటరింగ్ చాంబర్ ఏర్పాటు చేయబోతున్నానని అన్నారు. ఇప్పటికే ఇండోర్





స్టేడియం మంజూరి కాబడిందని దీని కోసం స్థలాన్ని పరిశీలిస్తున్నామని 4,5 నెలల్లో అదికూడా కార్యరూపం దాల్చుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రభుత్వ సహకారంతో ఇక్కడ క్రీడా పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో చూస్తే దమ్మపేట మండలంలో ఎక్కువ మంది క్రీడాకారులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటితో పాటు విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా స్టడీ సర్కిల్ కూడా నియోజకవర్గంలో త్వరలో ప్రారంభించబోతున్నామని, పలు పోటీ పరీక్షలు వ్రాయడానికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రధమ బహమతి రూ.30వేలును జీలుగుమిల్లి జట్టు గెలుపొందగా, ద్వితియ బహుమతి రూ.20వేలను మందలపల్లి జట్టు, తృతీయ బహుమతి రూ.10వేలను కొడిశలగూడెం జట్టు, 4వ బహుమతి రూ.5వేలను రాఘువాపురం జట్లు దక్కించుకున్నాయి. వీటితో పాటు పలు కన్సులేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రామచంద్రప్రసాద్, ఎంపిపి సోయం ప్రసాద్, కెవి సత్యనారాయణ, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, గురుకుల ప్రిన్సిపాల్ బి నాయక్, పర్వతనేని ప్రసాద్, గోపిశాస్త్రి, ఎస్ఐ కిషోర్‌రెడ్డి, సాయిల నర్సింహారావు, మోరంపూడి సాయికుమార్, పర్సా సత్తిబాబు, కళాశాల సిబ్బంది, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే జారె



*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,15,ప్రభాతవార్త ;*

తనకు విధ్యబుద్దులు నేర్పిన గురువు విశ్రాంత ఉద్యోగి సదాశివం మాస్టారు పుట్టిన రోజు వేడుకలలో అశ్వారవుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పాల్గోన్నారు.తనకు విధ్యనేర్పిన గురువు సదాశివం మాస్టారు మంలపల్లిలోని నివాసానికి వెళ్ళి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలిపి గురువు ఆశీస్సులు తీసుకున్నారు.గురువు సదాశివం ఎమ్మెల్యేగా ప్రజలు నీకు మంచి అవకాశం ఇచ్చారని ప్రజలకు సేవాచేసే అదృష్టంకలిగిందని వారికి సేవాచేసి మంచిపేరు సంపదించాలని అశీర్వదించారు.ఈ కర్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

## జనహృదయ నేతకు జన్మదిన వేడుకలు



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*

తెలంగాణా ఉప ముఖ్యమంత్రి, ఆర్ధిక, విద్యుత్ శాఖ మ ంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క జన్మదినవేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి కీలక పాత్ర పోషించారని, పీపుల్స్ మార్చ్ పేరుతో 1360 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా 17 జిల్లాల్లోని 36 అసెంబ్లీ నియోజక వర్గాలప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్ళారన్నారు.పార్టీ అధికారంలోకి తీసుకువచ్చే ందుకు భట్టి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుపర్సా వెంకటేశ్వరరావు, దోసపాటి రాంబాబు, పద్మ, జమలయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ కాల్స్‌ని నమ్మి మోసపోవద్దు: సిఐ జితేందర్ రెడ్డి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:*



ఫేక్ కాల్స్‌ని నమ్మి మోస పోవద్దని అశ్వారావుపేట సిఐ జితేందర్ రెడ్డి వ్యాపారస్థులకు సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట పట్టణంలోని వ్యాపారస్థులకు ప్రభుత్వ అధికారులం అంటూ, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అంటూ కాల్స్ చేసి లైసెన్సుల గురించి మాట్లాడి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అన్నారు. కావున ఫేక్ కాల్స్ నమ్మి భయభ్రాంతులకు గురి కావొద్దని ఎవరికైనా కాల్స్ వచి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యాపారస్థులు తగు లైసెన్సులు పొందాలని సిఐ సూచించారు.

## వినాయకపురం పిహెచ్‌సికి అంబులెన్స్ ఏర్పాటు



*అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంబులెన్స్ ఏర్పాటు చేసింది. ఇట్టి అంబులెన్స్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యవసర సమయంలో రోగులను సకాలంలో వైద్యశాలకు తరలించేందుకు అంబులెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం వైద్యశాలను పరిశీలించి సౌకర్యాలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:*

పామాయిల్ సాగు దారుల బ్రతుకులు మారాలంటే పసుపు బోర్డు మాదిరిగానే పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఎఐకెఎస్ కేంద్రకమిటి సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అశ్వారావుపేటలో తెలంగాణ పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ సొమ్మును కొందరు గెద్దల్లా తన్నుకు పోతున్నారని అన్నారు. పాలకులు వ్యవసాయం కోసం బడ్జెట్ కేటాయించడం తప్ప ఖర్చు చేసేది లేదన్నారు. పామాయిల్ పంటకు భరోసా కల్పించాలని, టన్ను గెలకు రూ.25వేలు హామీ ధర వచ్చేలా కేంద్రం చట్టం తేవాలని అన్నారు. పామాయిల్ సాగు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించినట్లుగానే తెలంగాణ పామాయిల్ రైతు సంఘం విస్తరించాలని ఆకాంక్షించారు. రైతాంగ సమస్యల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆయిల్‌ఫామ్ చట్టంతో రూపొందించిన సమాచార పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోతనేని సుదర్శన్, టి సాగర్, నున్నా నాగేశ్వరావు, ఎలమంచిలి వంశీకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవం సందర్భంగా హనుమాన్ చాలీసా



*దమ్మపేట రూరల్ ,జూన్ 15 ప్రభాతవార్త :*

స్థానిక మండల కేంద్రంలో ఉన్న శ్రీ గాయత్రీ ఆశ్రమంలో శ్రీ గాయత్రీ అమ్మవారి జన్మదినం సందర్భంగా ఆదివారం జరగనున్న వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా శనివారం 18 మంది ఆంజనేయ మహిళా భక్తుల చే హనుమాన్ చాలీసా పారాయణ, పఠన గ్రంధం జరిపారు.ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ,కుంకుమార్చనలు, అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. నేడు జరగబోయే వార్షికోత్సవ వేడుకలకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరుకానున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రేమ్‌సుస్థిర మూర్తిజీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## పామాయిల్ అడ్వైజరీ కమిటీలోకి ఎమ్మెల్యేను తీసుకోవాలి

*దమ్మపేట, జూన్ 15 ప్రభాతవార్త:*

పామాయిల్ అడ్వైజరీ కమిటీలోకి ఎమ్మెల్యే జారె ఆదినారాయణను తీసుకోవాలని ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌ఫామ్ గ్రోవర్స్ సొసైటీ నాయకులు మహేశ్వరెడ్డి, కె పుల్లయ్య, తాతారావులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో ఆయిల్‌ఫామ్ అశ్వారావుపేట నియోజకవర్గంలో సాగులో ఉందన్నారు. రాష్ట్రంలో అశ్వారావుపేట, అప్పారావుపే పామాయిల్ ఫ్యాక్టరీలు సైతం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోనివే అని అన్నారు. ఈ ప్రాంతంలో పామాయిల్ రైతులు సమస్యలు అత్యధికంగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున రైతుల సమస్యలు ప్రస్తావించడానికి పామాయిల్ అడ్వైజరీ కమిటీలోకి ఎమ్మెల్యే జారె ఆదినారాయణను తీసుకోవడం ద్వారా రైతులకు ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. జారె ఆదినారాయణను కమిటీలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నేడు రేడియో పుట్టిన రోజు

## తెలుగు ప్రసారాలకు 86 ఏళ్ళు



### ఇదే రోజు చెన్నయ్ కేంద్రంగా బ్రాడ్‌కాస్టింగ్

### ఈ అనుభూతులు నేటితరానికి ఆదర్శం కావాలి

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:**

నాల్గుపదుల ప్రాయం మీదికొచ్చిన ప్రతీ తెలుగువారూ ఆలిండియా రేడియో వైభవాన్ని తనివితీరా అనుభవించి ఆస్వాదించిన వారే. మరి ఆరోజుల్లో విజ్ఞానం- వినోదం- లోకంపోకడలు- ఇలాంటివెన్నో ఆకళింపు చేసుకోడానికి సమాజానికి రేడియో ఒక్కటే దిక్కు. మరో మాధ్యమం ఏముంది. ప్రపంచంలో ఏమూలన ఏం జరిగినా వీళ్ళు వార్తల బులిటెన్ ఇస్తేనే తప్ప తెలిసే సావకాశం అసలే లేదు. వ్యవసాయం మొదలుకుని వ్యాపారం.,కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, బాల వికాసానికి రేడియో అన్నయ్య అక్కయ్య వంటి వారి ప్రాయోజితాలు ఎన్నని చెప్పాలి. ఎందరు ఉద్దండుల సేవలను కొనియాడాలి. సాంస్కృతిక విభాగంలో నాటికలు, డ్రామాలు, ఆదివారం నాడు చలనచిత్రాలు అబ్బో ఆప్పట్లో ఆదో మరపురాని అనుభూతి. మాటల్లో చెప్పలేనిది. చెప్పడానికి తెలుగుభాషే చాలనిది. 86ఏళ్ల క్రితం సరిగ్గా ఇదేరోజున అంటే 16.06.1938 తేదీన రాత్రి 8.15 నిముషాలకు, మద్రాస్ వేదికగా తెలుగు ప్రసారాలు మొదలయ్యాయి. ఎయిర్ చెన్నయ్ పేరుతో బ్రాడ్‌కాస్టింగ్స్ ఇచ్చారు. నాటి మద్రాస్‌స్టేట్ ప్రధాని కుర్మ.వెంకటరెడ్డి, మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి సి.రాజగోపాలాచారి ల చేతులమీదుగా ఆ మహత్కార్యం తెలుగువారి సొంతమైంది. 1990 దశకం వరకూ ప్రతీ ఇంటా రేడియో ఆ కుటుంబంలో ఒభాగమైపోయింది.



ప్రముఖ న్యూస్ రీడర్ కందుకూరి సూర్యనారాయణ



దుగ్గిరాల పూర్ణయ్య



తిరుమలశెట్టి శ్రీరాములు

మారుమూల పల్లెలకు బయటి ప్రపంచంతో సంబంధాలు కలిపింది. ఉత్తర ప్రత్యుత్తరాలొక్కటే పరస్పర సమాచారాన్ని పంచుకోడానికి మార్గంగా ఉన్న అంతకుముందు సంవత్సరాల్లో, పూర్వపు గ్రామపంచాయతీలకు లౌడ్‌స్పీకర్(మైక్‌లు) లతో రెడియో ప్రసారాలను అనుసంధానం చేసి, ఉదయం సాయంత్రం వినిపించేవారు. గ్రామీణులు పనులకు వెళ్ళేముందు, వెళ్లి వచ్చాక ఇందులో వచ్చే వార్తలు, వ్యవసాయ సమాచారం, రచ్చబండల మీద కూర్చుని వినడం ఇప్పటికీ చాలామందికి గుర్తుండే ఉంటుంది. దీన్ని పబ్లిక్ రేడియో అనేవారు. అంటే అప్పటికి చాలామంది ట్రాన్స్‌సిస్టర్స్ కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఇలా సేవలందించేవారు. రాత్రిళ్లు చేలల్లో కాపలాకి వెళ్ళి అక్కడే నగిడి వేసుకుని పడుకునే రైతులు, రేడియోని చంకనపెట్టుకుని పాటలు వింటూ ఆనందించేవారు. ఇలా అన్నిరకాలుగా ఈ ప్రసార సాధనం ప్రజలకు విజ్ఞాన వినోదాలను పంచింది. 1970 దశకంలో హైద్రాబాద్‌లో తొలి టెలివిజన్ ప్రసారాలు మొదలయ్యే దాకా రేడియో ఒక్కటే దిక్కు.

### సంగీత సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట

రేడియో ప్రసారాల్లో సంగీత- సాహిత్య- సాంస్కృతిక- ఆద్యాత్మిక కార్యక్రమాలకు అగ్రాసనం ఉండేది. విజయవాడ స్టేషన్ 1948లో ఏర్పడ్డాక డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు తొలిస్టేషన్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. రజని,బుచ్చిబాబు,బందా కనకలింగేశ్వరరావు వంటి ప్రముఖులు డ్రామా విభాగంలోనూ, పింగళి లక్ష్మీకాంతం, స్థానం నరసింహారావు, జివి కృష్ణారావుల మాటామంతీ, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, చంబై వైద్యనాథ్‌భాగవతార్, పట్టు రాజగోపాలన్, త్రిచూర్ వి రామచంద్రన్, ఎఎస్ త్యాగరాజన్,కెజె. ఏసుదాస్, ఎంఎస్ సుబ్బలక్ష్మి, మదురై టిఎన్ శేషగోపాలన్, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్, వి.వరదరాజఅయ్యంగార్, సంధ్యావందనం శ్రీనివాస్, వంటి లబ్దప్రతిష్ఠులైన సంగీత సాధాల కచేరీలు వింటున్నప్పుడు ఒడలు పులకరించిపోయేవి. అసలు వాళ్ళ పేర్లు వింటుంటేనే తనువు తరించదూ. ధర్మసందేహాల శ్రీర్షికన ఉషశ్రీ, ప్రయాగనరసింహశాస్త్రిల సమాధానాలు ఓహ్ నభూతోనభవిష్యతి. ఓలేటి.వెంకటేశ్వర్లు, మల్లిక్, వింజమూరి సీతాదేవి, పాలగుమ్మి విశ్వనాథం, బాలాంత్రపు రజనీకాంతరావు, వంటి కారణజన్ముల లలిత సంగీతాలు ఈ జన్మకి ఇంకే కావాలనిపించేవి. ఈ సందర్భంగా ఆది దంపతుల గురించి ప్రస్తావించాలి. అదేనండి..,రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్య గా ప్రసిద్ధి పొందిన న్యాపతి రాఘవరావు, కామేశ్వరిల సేవలను ఎలా శ్లాఘించాలో మాటలు రావడం లేదు. “నారాయణగూడ లోని ఆంధ్రాబాలానంద సంఘం లో 1979-80 సంవత్సరాల్లో నేనూ సభ్యుణ్ణే. అప్పటికే వీరిద్దరూ 8 పదుల వయసు దాటిన ఆది దంపతులు. మాతో చిన్న చిన్న డ్రామాలు వేయించేవారు. అంతటి మహానుభావుల వద్ద శిష్యరికం చేసే అదృష్ణం నాకూ దక్కింది”. ఇది వేరే విషయం. ఆ తరువాత 1938లో హైద్రాబాద్ స్టేషన్ ఏర్పడిందట. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరధి, నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ వంటి రచయితలు కవులు రేడియోకి విశేష సేవలందించారు. రతన్ ప్రసాద్, శారదా శ్రీనివాసన్, నండూరి సుబ్బారావు ల గొంతులు వింటుంటే ప్రాణం లేచి వచ్చేది. అద్దంకి మన్నార్, దుగ్గిరాల పూర్ణయ్య, కుందుకూరి సూర్యనారాయణ, ఏడిద గోపాలరావు, జోలెపాళెం.మంగమ్మ, మామిళ్ళపల్లి రాజ్యలక్ష్మి, తిరుమలశెట్టి శ్రీరాములు, కొప్పుల సుబ్డారావు, ప్రయాగ రామకృష్ణ, డి.వెంకటరామయ్య, లు వార్తలు చదువుతున్నప్పుడు కలిగిన అనుభూతి అది పొందినవారికే తెలుసు. ఈ సందర్భంలో ప్రధానంగా ప్రస్తావించాల్సింది “మాస్కో రేడియో నుంచి ప్రసారమయ్యే తెలుగు వార్తలు-వాటిని ప్రజెంట్ చేసిన సుప్రసిద్ధులు బండారు శ్రీనివాసరావు”. ఆ వార్తలు అదోరకమైన ఫ్రీక్వెన్సీలో వినపడుతుంటే ఎంత హాయిగా ఉండేదో. ఇప్పటికీ ఇది చెవుల్లో మార్మోగుతుంటుంది. పల్లెసీమలు, కార్మికుల కార్యక్రమాల్లో ఏకాంబరం, బాలయ్య, చిన్నక్కల సంభాషణలు ఎంత బాగుండేవంటే చెప్పడానికి వీల్లేదు. నండూరి సుబ్బారావు, శారదాశ్రీనివాసన్, ల నాటికలు, నాటకాలు, ప్రతీ గడపలో మార్మోగిపోయేవి. కాల ప్రవాహంలో అనివార్యమైన సమాచార విప్లవ ధాటికి అవన్నీ చరిత్రలుగా మిగిలిపోయాయి. ఈ గత స్మృతులను తలచుకోవడం వల్ల నాటి తరానికి ఓ తృప్తి మిగులుతుంది. ఈనాటి యువతీయువకులకు రేడియో గురించి తెలుసుకునే అవకాశం చిక్కుతుంది.







ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లతో మేయర్ సమీక్ష

## పారిశుద్ధ్యం పనులపై అలసత్వం వహిస్తే చర్యలు



**కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లతో నగర మేయర్ పునుకొల్లునీరజ, సహాయ కమీషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి పారిశుద్ధ్య పనులపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులపై ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని వారు అన్నారు. కమర్షియల్ ఏరియాలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులకు ప్రత్యేకంగా డ్రైవ్ ఏర్పాటు చేయాలని వారు సూచించారు. వర్షాకాలంలో నగరప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. వర్షాకాలంలో కాలువలో ఎటువంటి చెత్త చెదారం లేకుండా నీరు సాఫీగా పోయేలా చూడాలని, ఎక్కడైతే కాలువలు పూడకపోయినయో ఆ కాలువలను గుర్తించి జెసిబిలతో, గ్యాంగ్ వర్కర్ల సహాయంతో సమస్య లేకుండా చూడాలన్నారు. ఎవరైతే చెత్త చెదారం కాలువలో వేస్తున్నారో చూసి వాళ్లకి జరిమానా వేయాల్సిందిగా ఎస్సైని ఆదేశించారు. రోడ్డుపై ఖాళీ ప్రదేశాలో వర్షపు నీళ్ల ఆగి ఉన్నందున సీజనల్ వ్యాదులు ప్రబలించే అవకాశం ఉంటుంది. కనుక తక్షణమే ఆ ప్రదేశాలను కచ్చా కాలువ కొట్టినీరు డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని డ్రైడే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, సాయంత్రం వేళ ఫాగింగ్ చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, శంకర్‌లుపాల్గొన్నారు.

## వాకర్స్ ప్యారడైజ్‌ను సందర్శించిన మేయర్

**కార్పొరేషన్, జూన్ 15, ప్రభాతవార్త:** నగరంలో స్థానిక 11, 41వ డివిజన్‌లో పర్యటనలో వాకర్స్ విజ్ఞప్తి మేరకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ వాకర్స్ పారడైజ్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ట్రాక్ చుట్టూ ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని, వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు, కుక్కలు, కోతులను రాకుండా పర్యవేక్షించాలని కోరారు. మరమ్మత్తు పనులకు వెంటనే అంచనాలు వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మేయర్ ఆదేశించారు. అనంతరం 41వ డివిజన్ నందు స్థానిక కార్పొరేటర్ కృష్ణ వాకర్స్ పారడైజ్ ఎదురుగా ఉన్న పెద్ద కాలువలో ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం సమస్యగా మారిందని మేయర్‌కు చూపెట్టడం జరిగింది. వర్షాలు వస్తే మురుగు ప్రవహించే అవకాశం ఉండదని వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇట్టి చర్యలపై స్పందించిన మేయర్ సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, గ్యాంగ్ వర్క్ పెట్టి వెంటనే సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 11వ డివిజన్ కవిరాజనగర్ సాయిబాబా గుడి ఎదురుగా జరుగుతున్న పెద్ద నాల కూడిక తీయుత పనులను పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ సరిపుడి రామదేవిసతీష్, పెద్ద కాలువకు ఇరువైపులా ఖాళీ స్థలాలల్లో పెరిగిన పిచ్చిమొక్కలు చెత్తను శుభ్రం చేసుకోవాలని, సంబంధిత యాజమానులు ఫోన్ చేసి సూచనలు చేశారు.

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు



## రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన డిసిపి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**కార్పొరేషన్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఆధ్వర్యంలోతలసేమియా వ్యాదిగ్రస్తులకు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయన, పులిపాటి వెంకయ్య, ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కశేఖర్‌గౌడ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యస్‌సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఖమ్మం జిల్లా ఐన్‌టియుసి అధ్యక్షులు నాగసీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె హుస్సేన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గౌస్, పాలకుర్తి నాగేశ్వరరావు, ముడుముంతల గంగరాజు, బచ్చలకూరి నాగరాజు, మల్లెల అజయ్, అయినాల నర్సింహారావు, మట్టా రవీందర్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి, అబ్దుల్ అహాద్, అనిల్, రవి, పుష్ప, రాజశేఖర్‌గౌడ్, యడవెల్లినాగరాజు, సోమనబోయిన సాయి నవీన్, యశ్వంత్, లంజంపల్లి వీరబాబు, రూరల్ మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అంజయ్యయాసీన్, ఇబ్రహీం గుడిబోయిన వెంకటేశ్వర్లు, పొట్ల పింజర రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని విద్యార్థికి 11లక్షల వార్షిక వేతనం

### ప్రతిభ చాటిన ప్రియదర్శిని విద్యార్థిని



**ఖమ్మం, విద్యావిభాగం, జూన్ 15, ప్రభాతవార్త:** అక్సెంచర్ బహుళజాతి సంస్థలో ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆసిఫా షైక్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విభాగంలో పాకేజ్జ్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆసోసియేట్‌గా 11లక్షల వార్షిక వేతనంతో ఎంపిక అయ్యిందని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచ మాంద్యం ఉద్యోగ అనిశ్చితి ఉన్నప్పటికి మా విద్యార్థిని గ్లోబల్ కంపెనీకి ఎంపిక చేయబడిందని కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో అది విద్య అయిన, వ్యాపారం అయిన ఏదైనా సరే జవాబుదారీతనం వుండాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ మొత్తం మూడు రౌండ్ల తర్వాత ఇంటర్వ్యూ జరిగిందని అన్ని విభాగాల్లో మా విద్యార్థిని అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.










# సమిష్టికృషితో ఉత్పత్తి సాధించాలి

**- పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలవాలి**

**- మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్ కన్వీనర్ లక్ష్మిపతిగౌడ్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టికృషితో సాధించాలని మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్ కన్వీనర్, ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన శనివారం ఏరియాలోని పీకేఓసీ-2 నందు మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్ ఆధ్వర్యంలో మన సంస్థ-మన గని-మన బాధ్యత అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు అంకితభావంతో రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలన్నారు. ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఇప్పటికే పీకేఓసీ-2 నందు అధికారులు, కార్మికులు అనే తేడాలేకుండా సమన్వయంతో, సమిష్టికృషిచేస్తూ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం జరుగుతుందన్నారు. 2024-25 సంవత్సరంలో ఏరియా వార్షిక ఉత్పత్తి లక్ష్యం 127.6లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలన్నారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగం చుకోవాలని, ప్రతిరోజు 18 నుంచి 20 గంటల వరకు



యంత్రాలు పనిచేయాలన్నారు. ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ముందస్తుగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని, చిత్తశుద్ధితో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. తొలుత పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉత్పత్తి, ఉత్పాధకత, బొగ్గు రవాణా తదితర అంశాలపై కార్మికులకు, అధికారులకు వివరించారు. కమిటీ సభ్యులు ఎస్వోటూ జీఎం డి.శ్యామ్ సుందర్, ఏజీఎం(ఈఅండ్ఎం) నర్సి రెడ్డి, డీజీఎంలు కె.వెంకట్రావు, అనురాధ, ఏరియా ఇంజనీరు వీరభద్రుడు, సురేష్, రమణారెడ్డి, సింగు శ్రీనివాస్, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు మేదరమెట్లకు ఘనస్వాగతం

*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు అనూహ్య మెజారిటీతో విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మణుగూరుకు చెందిన టిడిపి నాయకుడు మేదరమెట్ల నాగేశ్వరరావు విజయవాడలోని కనకదుర్గమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయంవరకు కాలినడకన బయలు దేరగా శనివారం ఆయనకు అశ్వాపురంలో టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికారు.ఆయనతోపాటు అశ్వాపురం మెయిన్ సెంటర్‌నుండి చింతిర్యాల క్రాస్‌రోడ్డువరకు పాదయాత్ర చేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రాయల భాస్కరరావు హోం నీడ్స్ సత్యనారాయణ టిడిపి వాసు గడిపూడి రవిశంకర్ ఉడతాని బాబూరావు తుళ్ళూరి రమేష్ ఉండవల్లి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు శనివారం మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారోజు కృష్ణమాచారి తోట నాగయ్య కందాల వెంకటరెడ్డి కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి పగడాల మల్లారెడ్డి నేలపట్ల రమణారెడ్డి పంపన సత్యనారాయణ తోట నర్సయ్య సుతారపు రంగయ్య పగిడిపల్లి కుమార్ పొడకంటి సురేష్ జీడిపెల్లి సత్తిరెడ్డి సురకంటి గంగారెడ్డి సోమ అశోక్‌రెడ్డి కారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తోలకాలను అడ్డుకున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*



మండలం లోని చింతిర్యాల ర్యాంపు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను శనివారం మండల ఆదివాసీ జేఏసీ నాయకులు అడ్డుకున్నారు. రాత్రింబవళ్ళు వందలాది ట్రాక్టర్లు ఇసుక అక్రమంగా తరలిస్తున్నా రెవెన్యూ మైనింగ్ పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన మండల ఆదివాసీ జేఏసీ నాయకులు శనివారం ట్రాక్టర్లను అడ్డుకొని అధికారులకు ఫిర్యాదుచేయగా గోదావరిలోకి ట్రాక్టర్లు వెళ్ళకుండా కందకం తవ్వించారు.గతంలో కందకం తవ్వించిన మరునాడే ట్రాక్టర్లు యధావిధిగా తిరిగాయి.ఈ సారైనా అధికారులు ఇసుక అక్రమతోలకాలను కట్టడి చేస్తారో లేదో వేచిచూడాలి.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, సింగరేణి వైద్య ఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ముత్యాలమ్మనగర్(మదీనానగర్)లో శనివారం ఉచిత హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది బి.రూపశ్రీ, నాగసాయి, పవన్‌రాజ్, గ్రామస్తులు మహమద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు-ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ వరకు పాదయాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*



ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘనవిజయం సాధించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మణుగూరుకు చెందిన టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు మొక్కులు చెల్లించుకునేందుకు శనివారం మణుగూరు-ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. మణుగూరు పీవీకాలనీ క్రాస్‌రోడ్డు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి పాదయాత్రగా బయల్దేరారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్లూరి ప్రకాష్, చందా మధు, పసునూరి సీతమ్మ, పసునూరి కృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ధర్మరాజు శంకర్, మడి శాంతమ్మ, వీరరాజు, వీరయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

*పినపాక, జూన్ 15, ప్రభాతవార్త*



డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్‌లో గల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచారు. అనంతరం అధ్యక్షుడు రామనాథం మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణలో అధికారాన్ని తిరిగి సాధించిన పెదతామని శపథం చేసి పీపుల్స్ మార్చ్ పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చినట్టు పట్టువదలని విక్రమార్కుడు భట్టి అని అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని సాధించడంలో ముఖ్యపాత్ర పోషించి తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని సైతం వదులుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొర్స ఆనంద్, ముస్లిం నియోజకవర్గ కన్వీనర్ మొహమ్మద్ బషీర్, పార్టీ సీనియర్ నాయకులు బోడ రమేష్, గొగ్గెల నాగేశ్వరరావు తొలెం కృష్ణార్జున, కస్తూరి లింగయ్య, మాటూరి ప్రవీణ్, నవ్వాతి శ్రీనివాస్, కొడెం రామ్మోహన్‌రావు, మిషన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ సేవలు అభినందనీయం

**- డాన్‌టూడస్క్ ఇన్‌చార్జి శ్రీనివాసగుప్త**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో వాసవీక్లబ్, వాసవివనితా వైభవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని డాన్‌టూ డస్క్ ఇన్‌చార్జి శ్రీనివాసగుప్త అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం గాయత్రీదేవి ఆలయం ఆవరణలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. ఒకేరోజు రూ.50వేల విలువగల సమాజ సేవా కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తొలుత బుగ్గ, రేగులగండి పంచాయతీలకు రూ.15ల విలువ గల రెండు వాటర్‌ట్యాంకులు, నిరుపేద చిరువ్యాపారికి తోపుడుబండి, చిన్నారులకు పుస్తకాలు, కానిస్టేబుల్‌కు రక్షణ కవచాలు, 10మంది అంధులకు చేతికర్రలు అందజేశారు. కేసా రాజేంద్రప్రసాద్, అంజలీ, శ్యామ్, నాగరాజు, వసుంధర, శేషుబాబు, విశ్వనాధగుప్త, బ్రహ్మయ్య, లక్ష్మి, రమేష్, కృష్ణమూర్తి, ఉమ పాల్గొన్నారు.



## దినసరి మార్కెట్, ఆదివారపు సంతకు బహిరంగ వేలం

కొత్తగూడెం టౌన్, జూన్ 15 - (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివారపు సంత, దినసరి మార్కెట్, కబేళా తదితర వాటికి ఫీజు వసూలు చేసుకునేందుకు కాంట్రాక్టు 01.07.2024 నుంచి 31.03.2025 వరకు 9 నెలలకు అలాట్ చేసేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘాల చట్టం 2019లోని సెక్షన్ 1(55), 147 (1), 152 సెక్షన్ అనుసరించి పురపాలక ఆదాయ, వ్యయ నిబంధనలను అనుసరించి మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెంచే కాంట్రాక్టు పద్ధతిన అలాట్ చేసేందుకు ఈ వేలం పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 20వ తేదీన సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని, వేలంలో పాల్గొనే ధరఖాస్తుదారులు రూ.25 వేలు చెల్లించి ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు షెడ్యూల్ పొందాలని, డిపాజిట్ దాఖలు చేసేందుకు 19వ తేదీ చివరి తేదీ అన్నారు. 20వ తేదీ ఉదయం 10.30 గంటలకు వేలం పాట ఉంటుందని చెప్పారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా నారాయణ జన్మదిన వేడుకలు



పాల్వంచ టౌన్, జూన్ 15 - (ప్రభాతవార్త):

పాల్వంచ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఘనంగా నారాయణ విద్యా సంస్థల అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్ఎం పూరేటి నరసింహారావు మాట్లాడుతూ... సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్యుడిదా ఎదిగి విద్యారంగంలో దిగ్గజం, చదువుతో పేదరికాన్ని దూరం చేయగలమని నమ్మి తెలుగు రాష్ట్రాలతో పాటుగా దేశం నలుమూలల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి విద్యా రంగానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, డీన్ రామకృష్ణ, రుచిత శ్రీ, పద్మ, మల్లేష్, సుజిత్, సురేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్స్ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలి




రుద్రంపూర్, జూన్ 15 - (ప్రభాతవార్త):

రామవరం కమ్యూనిటీ హాల్, సీఆర్పీ క్యాంపులోని పాత కమ్యూనిటీ హాల్ను ఏరియా జీఎం శాలెంరాజు సందర్శించారు. సుమారు రూ.25 లక్షల ఖర్చుతో జరుగుతున్న సివిల్ మరమ్మతు పనులను సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. కమ్యూనిటీ హాల్లోని పనులనుత్వరిత గతిన పూర్తి చేసి ఉద్యోగులకు వారి వివాహ, ఇతర ఫంక్షన్ కార్యక్రమాలకు కేటాయించేందుకు సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఆయన వెంట ఎస్ఓటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, మధుకర్, రాజారాం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ బి.శ్రీనివాస్, సివిల్ సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత:లక్కినేని




కొత్తగూడెం లీగల్, జూన్ 15 - (ప్రభాతవార్త):

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని, దినిపైన ప్రజలకు అవగాహన తీసుకురావడానికి ప్రతీ సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవంను



జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా మంది పిల్లలు చదువుల మధ్యలో మానేసి ఇటుక బట్టీలలో పరిశ్రమలలో బేకరీ షాపుల్లో పనిచేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వారి సమస్యలను తెలుసుకొని బడిలో చేర్పించాలని అన్నారు. ప్రమాదకర వృత్తులలో పనిచేయడం వల్ల వారు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాల కార్మికులతో వెట్టి చాకిరి చేయించడం చట్టరీత్యానేరమని అన్నారు. బాలలపై అనుచితంగా వ్యవహరిస్తూ వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకునే వారిని నిలువరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెండు రాజమల్లు, కాసాని రమేష్, హెచ్ఎం వసంతలక్ష్మీ, సంధ్యారాణి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్‌నగర్ వాసి నవీన్ మృతి



రుద్రంపూర్, జూన్ 15 - (ప్రభాతవార్త):

చుంచుపల్లి మండలం పెనగడప అంబేద్కర్‌నగర్ గ్రామానికి చెందిన ఇనుముల నవీన్ (35) శుక్రవారం రాత్రి చుంచుపల్లి బైపాస్‌రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో నవీన్ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వాసిరెడ్డి మురళి, యూసుఫ్, సత్యనారాయణ చారి ఉన్నారు.

## మాలలపై జరిగిన దాడిని ఖండించిన జేఏసీ నాయకులు

కొత్తగూడెం అర్బన్, (ప్రభాతవార్త):

మాలలపైన జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దతగడ గ్రామానికి చెందిన మాల కులానికి చెందిన వ్యక్తిపై అపనిందలు వేసి విచక్షణ రహితంగా రక్తాలు వచేవలా గయపర్చి హత్యాయత్నం చేసిన అగ్రవర్ణ కుల సుధాకర్‌పై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగారావుతో పాటు మెంతిని కొండలరావు, కొంగల వినోద్ పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్15 - (ప్రభాతవార్త):

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలను నిర్వహిస్తున్నట్లు యువజన, క్రీడల జిల్లా అధికారి కె.సంజీవరావు తెలిపారు. హాకీంపేటలోని క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి మండల స్థాయి ఎంపికలను ఈనెల 21 నుంచి 25తేదీల్లో మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) ఆధ్వర్యంలో మండలకేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. మండలస్థాయిలో ఎంపికయినవారిని జిల్లాస్థాయి పోటీలకు అక్కడి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

-ఎంపికలకు అవసరమైన ధృవపత్రాలు:

ఆధార్‌కార్డు (ఒరిజినల్), ప్రస్తుత పాఠశాల నుంచి విద్యార్హత, వయస్సు ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, 3వతరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, కమ్యూనిటీ సర్టిఫికేట్, పాస్‌పోర్టుసైజు ఫోటోలు (10) వెంట తీసుకువెళ్లాలి.

## కలెక్టరేట్‌లో జాబ్‌మేళా

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్15 - (ప్రభాతవార్త):

ప్రవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలకు జాబ్‌మేళాను నిర్వహించినట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి విజేత ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాబ్‌మేళాకు జిల్లావ్యాప్తంగా 220మంది అభ్యర్థులు పాల్గొన్నరని వారిలో 102 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. అపోలో ఫార్మసీలో 92, సాయి అంజనా మోటార్స్‌కు 10మంది ఎంపికయినట్లు ప్రకటించారు.

## వర్క్‌షాప్‌లో ఐఎన్‌టీయూసీ పిట్ కమిటీసమావేశం



రుద్రంపూర్, జూన్ 15 - (ప్రభాతవార్త):

సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో ఐఎన్‌టీయూసీ పిట్ కమిటీ సమావేశాన్ని పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ రజాక్ పాల్గొని ఏరియా వర్క్‌షాప్‌లో ఉన్న సమస్యలను పిట్ కమిటీ ద్వారా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేంగని అశోక్, సంఘవీర, ఐమంత్, వెంకటస్వామి, చందులాల్, కిరణ్‌కుమార్, గోపాల్, తిరుపతి, బాబుద్దీన్, దుర్గాప్రసాద్, రాజు, కొప్పుల కుమార్, ప్రభాకర్, టి.రమేష్, సముద్రాల శ్రీనివాస్, ఈశ్వరరావు, సాగి మోహన్, శ్రీనివాస్, యాకుబుద్దీన్, సత్యనారాయణ, మహేశ్వరరావు, నరసింహారావు, ఓం ప్రకాష్, సుందర్‌రాజు, పరశురాం, పీఆర్‌సీ రెడ్డి, శ్రీకాంత్ శర్మ, శ్రీమన్నారాయణ, సలిగంటి శ్రీనివాస్, రాందాని, జడల చంద్రశేఖర్, రాజేందర్, పరశురాం, కనకయ్య, శ్రీహరి, ఆలీ బేగ్, వీర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 17న బక్రీద్ ఈద్ ఉల్ ఆదా నమాజ్

కొత్తగూడెం అర్బన్, జూన్ 15 - (ప్రభాతవార్త):



ఈ నెల 17వ తేదీన ఉదయం 8.15 గంటలకు బక్రీద్ ఈద్ ఉల్ ఆదా నమాజ్ 15 నిమిషాల పాటు జరుగుతుందని రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఉర్దూఘర్ ప్రెసిడెంట్ నయీంఖురేషి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా మసీద్‌ఏ బైతుల్లాహ్ ఓల్డ్ డిపో మసీదులో సోమవారం ఉదయం 8 గంటలకు, రైల్వే మసీదులో ఉదయం 8.30 గంటలకు, కొత్తగూడెం జామియా మసీదులో ఉదయం 9 గంటలకు బక్రీద్ నమాజ్ జరుగుతుందని అన్నారు. పట్టణంలోని నాలుగు చోట్ల జరిగే ఈద్ నమాజ్‌కు ముస్లిం ప్రజలు సకాలంలో చేరుకొని సహకరించాలని కోరారు.

# పెట్టుబడిదారులదే పెత్తనం

**- ప్రభుత్వ రంగ సంస్థలు పతనం**
**: ప్రొఫెసర్ యుగల్ రాయలు**

*పాల్వంచ, జూన్ 15 - ప్రభాతవార్త:*
ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొఫెసర్ యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా జరుగుతున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని, సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని అన్నారు. యువతకు ఉదోనయగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్ద పెద్ద చదువులు



చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలువులు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు.

– ప్రజా సమస్యలు ముందుకు తెస్తాం : సాబీర్‌పాషా

దేశం భవిష్యత్తుకు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జిల్లాస్థాయి శిక్షణా తరగతులు ముగింపు వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత పేరిట రాజకీయాలు సరైనవి కావని, దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బీజేపీకి 400లకు పైగా సీట్లు వస్తాయని



భావించినప్పటికీ చతికిల పడ్డారని మతాధారంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. దేశ ప్రజలకు అభివృద్ధి అవసరమని, మతం రాజకీయాలకు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు అయోధ్య, ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, డి. సుధాకర్, పద్మనాభరాజు, గుగులోత్ రాంచందర్, బందం నాగయ్య, బొర్రా కేశవులు, రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండీ యూసుఫ్, పి.సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నా లేకపోయినా

*-ఎర్రజెండా నీడలో ప్రజలపక్షాన అండగా నిలుస్తున్నాం -రాబోయేది యువతరమే నీతి,నిజాయితీ నిబద్ధతతో పనిచేయండి*

***-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్-బీఆర్ఎస్ పార్టీ నుంచి సిపిఐ పార్టీలోకి 20కుటుంబాలు చేరిక***

*ఖమ్మం రూరల్, జూలై 15, ప్రభాతవార్త:*
అధికారం ఉన్న లేకపోయినా ఎర్రజెండా నీడలో ప్రజలపక్షాన అండగా నిలిచామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని బీఆర్ఎస్ పార్టీ నుంచి 20కుటుంబాలు బీఆర్ఎస్ నాయకుడు బుద్ధి రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నాయకులు దండి రంగారావు సారధ్యంలో పార్టీలో చేరాయి. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దండి సురుష్ మాట్లాడారు. ఇక్కడ పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని చూసి ఎంతో మంది స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారన్నారు. అంతేకానీ అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ప్రలోబాలకు గురిచేస్తూ ఊకదంపుడు హామీలు ఇచ్చి జెండాలు మార్పించుకున్న సంస్కృతి తమది కాదన్నారు. రాబోయే రోజులు యువతరానివేనని నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందాలన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పార్టీలో చేరిన బుద్ధి రామకృష్ణ, బుద్ధి జానకి రాములు, బుద్ధి అప్పారావు, బుద్ధి రవి, బుద్ధి వీరనాగులు, బుద్ధిఅంజి, బుద్ధి రాము, బుద్ధి ఉప్పనయ్య, బుద్ధి రమణ, బుద్ధి వెంకన్న, బుద్ధి చిన్న వెంకన్న, బుద్ధిరామయ్య, బుద్ధి సహదేవ్, బుద్ధి రాంకోటయ్య,బుద్ధి కృష్ణయ్యలతో పాటు పలు కుటుంబాలు దండి సురేష్ పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, మండల సమితి సభ్యులు మామిడి శంకర్‌రెడ్డి, వెన్నం భాస్కర్,రామిడి రమేష్, వెంపటి సురేందర్, కోట శ్రీనివాసరెడ్డి, వెంపటి వెంకన్న, గణపరపు నాగయ్య, గణపరపు వీరన్న, దొంతగాని వెంకన్న, మేళ్ల చెరువు రవి, బుద్ధి నాగేశ్వరరావు, రజబెల్లి రమేష్,నాగరాజు, ఐటియుసి నాయకులు మేళ్లచెరువు గురవయ్య, ఏర్పులబ్రహ్మం, టేకుమట్ల శ్రీను, పొన్నెకంటి చక్రవర్తి, ఏర్పులబాలకృష్ణ, వల్లబోయిన వినోద్, యువజన సంఘం నాయకులు మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, పొన్నెకంటి అఖిల్, బియ్యాలరాజు, పానమాకుల కృపాకర్, పేరాల ఆనంద్, రెబ్బగొండ్ల గోపి, జేమ్స్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన కలెక్టర్ గౌతమ్‌కు నెలనెలా వెన్నెల నిర్వాహకుల వీడ్కోలు



*ఖమ్మం కల్చరల్, జూన్ 15, ప్రభాతవార్త:*
జిల్లా కలెక్టర్‌గా జిల్లాలో తనదైన ముద్ర వేసిన వి.పి.గౌతమ్‌కి నెలనెలా వెన్నెల నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిని రవి,అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్ వీడ్కోలు తెలియజేశారు. కళాకారుల పట్ల ఆదరణలతో ఉండే వారని భక్తరామదాసు కళాక్షేత్రంలో అడిగిన వెంటనే మైకులు ఇతర సౌకర్యాలు కల్పించారని అందువల్ల సాంస్కృతిక కార్యక్రమాలు పెరిగాయని జిల్లాతో వారి అనుబంధం మరువలేనిదని తెలియజేశారు.

## మహిళా హోంగార్డ్‌కు సన్మానం

*ఖమ్మం క్రైం,జూన్ 15, ప్రభాతవార్త:*



ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యా రాణి మహిళా హోం గార్డును పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ మాట్లాడుతూ సుదీర్గకాలంగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని ఇన్‌వర్డ్ సెక్షన్‌లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికేకానీ తన వ్యక్తిత్వానికి కాదని మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబసభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, హోంగార్డ్ ఆర్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీ నీరజ, హోంగార్డ్ ఆసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## విజయవంతంగా ఇఫ్టూ పాల్వంచ ఏరియా రెండో మహాసభ



*పాల్వంచ, జూన్ 15 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ హాల్‌లో భారత కార్మిక సంఘాలు సమైక్య (ఇఫ్టూ) పాల్వంచ ఏరియా రెండవ మహాసభ మల్సూర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. సభలో ప్రారంభ ఉపన్యాసం గోకినపల్లి ప్రభాకర్, ఆర్.మధుసూధన్‌రెడ్డి, వై. గోపాలరావులు మాట్లాడుతూ... కార్మికులు తమ హక్కుల కోసం దశాబ్దాల కాలం నుంచి ఎన్నో పోరాటాలు నిర్వహించినా ఫలితంగా పాలకవర్గం పార్టీలు తమకు ఇష్టం లేకపోయినా కొన్ని హక్కులను అమలు చేసేందుకు ముందుకు వచ్చారని, ఈ క్రమంలో కేంద్రంలో గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు 4 లేబర్ చట్టాలను ముందుకు తెస్తుందని అన్నారు. 8 గంటల పని విధానం రద్దు చేసి 12 గంటల పని విధానం లేదా 18 గంటల పని దినాన్ని అమలు పర్చేందుకు చూస్తోందని, అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దా బిక్షం, గోనెల రమేష్, నిమనమల రాంబాబు, వేల్పుల రమేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

*పాల్వంచ, జూన్ 15 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పూర్ణ టీ స్టాల్‌లో జన హృదయనేత మల్లు భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం తెలంగాణ తొలి డిప్యూటీ సీఎం అయిన భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేశారు. వానపాకుల రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవీలాల్ నాయకత్వంలో సంబురాలు జరిగాయి.



డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రంగారావు, యర్రంశెట్టి ముతనతయ్య, మురళీ నాయక్, ఎండీ మంజూర్, నాగేశ్వరరావు, కొమ్మరాజు విజయ్, ఉపేందర్ నాయక్, చారీ, సాంబయ్య పాల్గొన్నారు.

## పోలీసు ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

*కొత్తగూడెం క్రైం, జూన్ 15 - ప్రభాతవార్త:*
మల్టీ జోన్ 1 పరిధిలోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సివిల్)ను బదిలీలు, పోస్టింగ్ ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం పీసీఆర్‌లో ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ముత్యం రమేష్‌ను ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ సిఐగా పోస్టింగ్ ఇచ్చారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మండల వ్యాప్తంగా మంత్రి భట్టి పుట్టినరోజు వేడుకలు

**కారేపలి, జూన్ 15, ప్రభాతవార్త :** సింగరేణి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మధిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహా పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని కల్పించి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చే క్రమంలో భట్టి విక్రమార్క చేసిన సేవలను నేతలు గుర్తు చేసుకున్నారు. కార్యకర్తలు నినాదాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. అదే విధంగా మండల కాంగ్రెస్ యువజన నేత మేదర వీరప్రతాప్ టోనీ



ఆధ్వర్యంలో 20 గ్రామ కాంగ్రెస్ కమిటీలకు కేకులు అందజేయడంతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మేదరి ప్రతాప్, తాజుద్దీన్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాద్యక్షులు సురేందర్ మనియర్, వైరా యూత్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారి అప్పారావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, నాయకులు గుగులోత్ భీముడు, గుగులోత్ నాగవేణి, ఈసాల ఛాయాదేవి, ఎండి అనిఫ్, షేక్ షఫీ, మేదరి రాజా, బోడ సేట్రాం, గమిడి నర్సింహారావు, సట్టు వీరభద్రం, పాటీ నర్సయ్య, గుగులోతు పద్మ, మంగ్యా నాయక్, వీరన్న, శంషుద్దీన్, చాంద్‌పాషా, ఎండి యాకుబ్ అలీ, రెడ్డబోయిన జగ్గయ్య, దూడ అర్జున్‌రావు, హట్కర్ రాంబాబు, వీరన్న పాల్గొన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భట్టి పుట్టినరోజు వేడుకలు

**కారేపల్లి, జూన్ 15, ప్రభాతవార్త :** రాజకీయ రంగంలో అందివచ్చిన అవకాశాలను వినియోగించుకొని అంచలంచెలుగా రాజకీయ ప్రస్థానం కొనసాగించి ఇప్పుడు సాధారణ రైతు స్థాయి నుంచి ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన భట్టి విక్రమార్క జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడియాల సుధాకర్ అన్నారు. ఈ సందర్బంగా భట్టి విక్రమార్క పుట్టినరోజు శనివారం సింగరేణి గ్రామంలో మండల కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ..... ఫీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అధికంగా రైతుల సమస్యపై మాట్లాడిన భట్టి విక్రమార్క అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన హామీలను పొందుపరచి అమలు చేసేందుకు సిద్దమైయ్యారన్నారు. నిరంతరం పార్టీ కోసం పని చేస్తే భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కేత్ ప్రధాన కార్యదర్శి కిలారు అప్పారావు,







మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో వేడుకలు**

యావత్ భారతదేశంలో మైనార్టీలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుందని మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు ఎండి యాకుబ్ అలీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను శనివారం సింగరేణి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్బంగా మైనార్టీ వారు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అదనంగా నిధులు కేటాయించాలని కోరారు. భట్టి విక్రమార్క ప్రజా నాయకుడు అని కార్యకర్తలను నిరంతరం కాపాడుకునే వ్యక్తి అని కొనియాడారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి భట్టి కృషి అని నిర్వచనం అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాష, సింగరేణి షాదిఖానా, చైర్మన్ షేక్ షఫీ, కోఆప్షన్ సభ్యులు ఎండి అని , సికిందర్, జావిద్, శంషుద్దీ, చాంద్‌పాషా, అజ్మత్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

# మొలకెత్తిన పత్తి చేలు



## వర్షాల రాకకు రైతుల నిరీక్షణ- పత్తి సాగు వైపు రైతన్నల చూపు

**కారేపల్లి, జూన్ 15, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యాప్తంగా రైతులు పత్తి పంట సాగు వైపు దృష్టి సారించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఈ ప్రాంతంలో మే నేలలో పడిన వర్షాల ప్రభావంతో దుక్కులు దున్ని పలు ప్రాంతాల్లో పత్తి విత్తనాలు వేశారు. కాగా కొన్ని పత్తి చేలలో మొక్కలు మొలవగా మరి కొన్ని వాటిల్లో వర్షం వైపు రైతన్నలు నిరీక్షిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో



సుమారు 20,000ల ఎకరాలకు పైగా రైతులు పత్తి సాగు చేస్తున్నట్లు తెలుస్తుంది. దుక్కులు దున్ని పత్తి విత్తనాలు నాటుకుని నెల రోజులు కావస్తున్న వర్షాలు కురవకపోవడంతో రైతులు విత్తనాలను మొలకెత్తించేందుకు మోటర్ల ద్వారా, డ్రీప్ ప్పింకర్లతో మొలకెత్తించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కరెంటు కూడా సక్రమంగా ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే నాటిన విత్తనాలు మొలకెత్తకపోవడమే కాకుండా భవిష్యత్ అంధకారం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ. 10వేల పైన విత్తనాలు దున్నుడు ఖర్చులకు రైతులు ఖర్చు చేశారు. ఇకపోతే గత సంవత్సరం మిర్చి సాగు చేసిన రైతులు నల్లి తెగులు ప్రభావంతో పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో అనేక ప్రాంతాల్లో రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పత్తి సాగు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా రైతులు వర్షాల రాక కోసం నిరీక్షిస్తున్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 175 సేవా కార్యక్రమాలు

**వైరా, జూన్15,ప్రభాతవార్త:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో 175 సేవా కార్యక్రమాలను రూ.14లక్షలతో నిర్వహించామని గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి తెలిపారు. రూ.5లక్షలతో 12 లాప్టాప్‌లు, లక్ష రూపాయలతో కుట్టుమిషన్‌లు అందించామని తెలిపారు. జిల్లాలో లక్షల రూపాయలతో లయన్స్ హాస్పిటల్ నుండి ఐ క్యాంప్స్ నిర్వహించామని 127 మందికి దుప్పట్లు రూ.40వేలతో వీల్‌చైర్‌లు, ట్రైసైకిళ్ళు పినపాక గ్రామంలో రూ18వేలతో డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో త్రాగునీరు బోర్ నిర్మాణం చేశామని, అదేవిధంగా ఉచిత కంటి ఆపరేషన్లు విద్యార్థులకు ఆర్థిక సాయం హరితహారం విద్యార్థులకు ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందించామని తెలిపారు. 175 సేవా కార్యక్రమాలను కార్యవర్గ సభ్యులు సహకారంతో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, వుంద్రు



శ్యామ్‌బాబు ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సహకరించిన ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు





**కారేపల్లి, జూన్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి 8వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అద్యక్షుడు తురక నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాలు, కుంకుడమ, పసుపు, గంధం, పాలు, రసాలతో అభిషేకాలు నిర్వహించి అర్చనలు చేశారు. పూజారులు గోదావరి ఈశ్వర శాస్త్రీ, నాగసాయిశర్మ, మల్లికార్జునశర్మలు ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షధారణ, అభిషేకం, కుంకుమ పూజ, అమ్మవారికి ప్రేత్యక అలంకరణం, హోమం అనంతరం తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ కమిటీ అద్యక్షుడు తురక నారాయణ, సావిత్రి, తురక రాంబాబు, రమణ, ఇమ్మడి తిరుపతిరావు, ఎంపీటీసీ రమాదేవి, బాధావత్ హాదిరాం, సోనీ దంపతులు పీటలపై కూర్చొని హోమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మహాన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయంలో మండల తహాశీల్దార్ సోనబోయిన సంపత్‌కుమార్, ఎంపీడీవో జి సురేందర్, కారేపల్లి ఎస్సై నార్లపురం రాజారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కమిటీ సభ్యులతో కలిసి కారేపల్లి ఎస్సై నార్లాపురం రాజారాం ప్రారంభించారు. ఎస్సై ఆలయ కమిటీ సభ్యులకు ధూప దీప నైవేద్యాలకు అవసరమైన పూజా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్‌కు డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన

**వైరా, జూన్15,ప్రభాతవార్త:**



వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్.శివప్రసాద్ అధికార పర్యటన సందర్భంగా గ్రేట్ విజన్ క్లబ్‌ని సందర్శించి సంవత్సర కాలంలో చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించారు. ఇప్పటివరకు చేసిన సేవా కార్యక్రమాలకు అభినందనలు తెలియజేశారు. జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు చేశారని క్లబ్ కార్యవర్గానినన అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నూతన వాహనాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారాలకు గొడుగులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ స్థల దాత లయన్ కాపా గోపాల రావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత, గంగవరపు కిషన్, వ్యయ్యాయం రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, కె.గోపి,



లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, చింతోజు నాగేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

*తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త*

ఈ నెల 19వ తేదీన తల్లాడలో జరిగే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో 2011 కౌలు రైతుల చట్టాన్ని అమలు చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులను అసలు రైతులే కాదని విస్మరించిందని, తెలంగాణ రాష్ట్రంలో 40 శాతానికి పైగా కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి ద్వారా అనేక మందికి ఉపాధి లభిస్తుందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. భూ యజమానికి నష్టం లేకుండా కౌలు రైతులకు



భరోసా కల్పించాలని, రైతు భీమా, పంటల భీమా కూడా వర్తింపజేయాలని, ప్రభుత్వమే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నోడల్ అధికారిని నియమించి, కౌలు రైతులను గుర్తించి అర్హత పత్రాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రైతు ఋణాన్ని ఎటువంటి షరతులు లేకుండా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, అయినాల రామలింగేశ్వరరావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, జూన్,15, ప్రభాతవార్త ;*

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థికశాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మది వేడుకలు సత్తుపల్లి క్యాంప్ కార్యలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యి శనివారం జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కటింగ్ చేసి మీఠాయిలు పంచారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ తోట సుజల రాణి, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చల్లాగుళ్ళ నర్సింహారావు, గాదె చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు శివవేణు, పింగళి శ్యామెలు, కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి, కమల్, పాపాతదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నియోజకవర్గంలోని వేంసూరు, పేనుబల్లి మండలలకు చెందిన 56 మందికి ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయల చొప్పున ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి, దయానంద్‌లు క్యాంప్ కార్యాలయంలో పంపిణం జరిగింది.¯ ఏమండలలోని ఎస్‌సి, ఎస్‌టి, ఇబిసి కులాలకు చెందినా వారు వివాహం చేసుకున్న పేద వర్గలకు చేందిన వారికి ఈ పథకం క్రిందా రూ ;56 లక్షలు విలువైన కళ్యాణ లక్ష్మి చేక్కులను ఎమ్మెల్యే అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో పై మండలల తాసిల్దార్లు రాజు, ప్రతాప్, ఆర్ఐలు, ఆధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్‌ను అభినందించిన ఐటిడిఏ పీవో



*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఆదివాసీ గిరిజన కుటుంబాల జీవన మనుగడను కొనసాగించే సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోతున్న ఆదివాసీ గూడెంలలో నేటి తరానికి తెలియజేయడానికి ఒక వినూత్న ప్రయత్నంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కత్తే శ్రీధర్‌బృందం ఐటిడిఏ ప్రాజెక్ట అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతరించిపోతున్న ఆదివాసీ కళలపై ఆదివాసీలకు అవగాహన పరుస్తూ వారిని ఆదివాసీ సంస్కృతి నృత్యాలను నేర్పిస్తూ సంస్కృతి సంప్రదాయాల పట్ల కళా నైపుణ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడమే కాక దీనిపై డ్యాకుమెంటరీ చేసి భావితరాలకు అందించే ఉద్దేశ్యంతో ముందుకు రావడం చాలా గొప్ప విషయం ఈ సందర్భంగా వారిని అభినందించి సంస్కృతి సంప్రదాయాలను ఆదివాసీ గిరిజన కుటుంబాలు కాపాడుకునే విధంగా గిరిజన యువకులు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీవో గురుకుల వెంకటేశ్వరరాజు, ఆదివాసీ కళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోయం విక్రమ్, ఐటిడిఏ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, రేలా కళా బృందం నాయకురాలు సుధారాణి, కార్యదర్శి ఆనంద్, తిరుపతి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## కేవీపీను కలిసిన పొదెం వీరయ్య



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ముఖ్య సలహాదారుడు కేవీపీ రామచంద్రరావు శనివారం భద్రాచలం వచ్చిన సందర్భంగా టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీకు సంబంధించిన గత వైభవాలు గురించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, భద్రాచలం మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, రౌతు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి



*కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త*

ఈ నెల 20వ తేదీన జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కల్లూరు ప్రభుత్వాసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం, ఆరోగ్య ఉప కేంద్రాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, వైద్యాధికారులు నవ్యకాంత్, తబస్సుమ్‌లు పాల్గొని సమీక్షించారు. ఈ నెల 20 తేదీన 1 నుంచి 19 సంవత్సరాలు వయస్సు కలిగిన విద్యార్థులకు పూర్తి స్థాయి మందు గోలి, 1 నుంచి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం గోలి వేయాలని సిబ్బందికి సూచించారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ మందు గోలీలు వేయనున్నట్లు వారు తెలిపారు.

## కల్లూరులో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు



*కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం కల్లూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, బిసి సెల్ అధ్యక్షుడు గోను వెంకట కృష్ణ, వనుకూరి నరసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్బూరి కొండయ్య, యరమల నర్సిరెడ్డి, ఐలూరు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త*

విద్యుత్ లైన్ల మరమ్మత్తులలో భాగంగా ఆదివారం ఉదయం. గం. 8.00 నుంచి గం. 1.00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి గణేష్ తెలిపారు. టౌన్ 1 ఫీడర్ పరిధిలో ఉన్న 3 వేల మంది వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని పాదయాత్ర

*కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త*



సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, లోక కళ్యాణం కోసం మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌కు చెందిన భక్తులు శనివారం అంజనాపురం దేవాలయం వరకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పద్మావతి, కిష్టంశెట్టి సావిత్రి, పోకల ఉపేంద్ర, వంగల శ్రీను, కిషోర్, నరసింహారావు, బుర్రి వెంకట రామయ్య, కురవెళ్లి కృష్ణమాచారి, నీలం అంజయ్య, వాసిని కిషోర్, తండు లక్ష్మయ్య, గంగవరపు పుల్లమ్మ, యం పద్మావతితో పాటు మొత్తం 60 మంది పాదయాత్రలకు బయలుదేరి వెళ్లారు.

# ఆర్‌టిసి బస్టాండ్ 'లీజ్' టెండర్‌లను విరమించాలి

## -బస్టాండ్ స్థలంను ప్రయాణీకుల కోసం పునరుద్దరించాలి-మంత్రి పొంగులేటి జోక్యం చేసుకోవాలి






*నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*
ప్రజల ప్రయాణాల సౌకర్యార్థం నేలకొండపల్లిలో నిర్మించిన ఆర్‌టిసి బస్టాండ్ స్థలాన్ని ఫంక్షన్‌హాల్ పేరిట ఇతరులకు కట్టబెట్టేందుకు ఆర్‌టిసి అధికారులు చేపట్టిన 'లీజ్' టెండర్ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ, వివిద రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు, ప్రజలు, ప్రయాణీకులు ఆంధోళన చేపట్టాయి. ఈ విషయమై స్థానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని టెండర్ ప్రక్రియను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ఆంధోళన నిర్వహించారు. సంభందిత మండల పరిషత్ అధికారికి వారు వినతిపత్రం అందచేసారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులకు 'లీజు'కు ఇచ్చిన నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్ స్థలంలోని ఫంక్షన్‌హాల్‌ను వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా ఇటీవల ఖమ్మం ఆర్‌టిసి అధికారులు 'లీజు' గడువు ముగియడంతో ఫంక్షన్‌హాల్‌ను స్వాధీనం చేసుకుని 'గేట్ల'కు తాళ్ళాలు వేసి 'సీజ్' చేసారు. దీంతో ఇక్కడి ఆర్‌టిసి బస్టాండ్ తిరిగి పునరుద్దరణ జరుగుతుందని ప్రయాణీకుల ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు అందరూ భావిస్తున్న తరణంలో ఈ నెల 18వ తేదీ లోపుగా నేలకొండపల్లి బస్టాండ్‌లోని ఫంక్షన్‌హాల్ 'లీజ్' కోసం మాన్యువల్ టెండర్‌లను వేయాలని కోరుతూ సంభందిత ఆర్‌టిసి అధికారులు ప్రకటన చేయడంతో వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ఆర్‌టిసి అధికారులు చేపడుతున్న విధానాలు మారవా,...ప్రయాణీకుల ఇబ్బందులు పట్టవా? అని వారు ప్రశ్నిస్తున్నారు. 1990లో అప్పటి నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ పెండ్యాల సత్యనారాయణ చొరవతో ఇక్కడ ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణం కోసం కృషి చేసారు. ఫలితంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించింది. దీంతో బస్టాండ్ నిర్మాణం జరగగా అప్పటి జిల్లా ఇంచార్జ్ మంత్రి జివి సుధాకరరావు ప్రారంభించారు. దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో బస్టాండ్ స్థలం ఉంది. దీని విలువ కోట్ల రూపాయలలో ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇట్టి బస్టాండ్ స్థలంను ప్రజలకు, ప్రయాణీకుల కోసంవినియోగం లోకి తీసుకు రాకుండా సంభందిత అధికారులు మరల బస్టాండ్ ఫంక్షన్‌హాల్‌ను 'లీజు'కు ఇచ్చేందుకు నిర్ణయించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేలకొండపల్లిలో ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను ఫంక్షన్‌హాల్ పేరిట వ్యాపార కేంద్రంగా అధికారులు మార్చడంలోని అంతరార్థం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను పునరుద్దరణ చేయాల్సిన అధికారులు ఫంక్షన్‌హాల్ పేరిట 'లీజు'కు కట్టబెట్టేందుకు ప్రయత్నించడంలోని జౌచిత్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ లేక ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా స్థానిక పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి బస్టాండ్ ఫంక్షన్‌హాల్‌ను 'లీజ్' పేరిట ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే చర్యలను అడ్డుకోవాలని వివిద రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ప్రయాణీకులు, ప్రజలు కోరుతున్నారు.

# పిల్లల ఆరోగ్యం కోసం నులి పురుగులను నిర్మూలిద్దాం

*కామేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*
పిల్లల ఆరోగ్యం కోసం నులి పురుగులను నిర్మూలిద్దామని ఎంపీడీవో జి.రవీందర్, డాక్టర్ నెల్లూరి చందన అన్నారు.ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం కోరుతూ శనివారం కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.మండల వ్యాప్తంగా ఒక సంవత్సరం నుంచి 19సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ వచ్చే నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్‌లను మింగించడం జరుగుతుందని తెలిపారు.పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి,నులిపురుగుల నివారణకు





ఆల్బెండజల్ మాత్రలు ఎంతగానో దోహదపడతాయన్నారు.పిల్లలకు చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, చేతులు కడిగే విధానం పై కూడా సంపూర్ణ అవగాహన కల్పించాలని కోరారు.ఈ మేరకు పంచాయితీ కార్యదర్శులు పంచాయితీ సిబ్బందిచే ముమ్మరంగా గ్రామాల్లో టాం టాం వేయించాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇప్పటి నుండే అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.సంపూర్ణ ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రభుత్వ వైద్య సేవలను రోగులు తోపాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ జి.శిరీష, సిహెచ్‌వో సుధారాణి, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు,పంచాయితీ కార్యదర్శులు హక్కర్ పార్వతి, అనురాధ, భార్గవి, అనిల్, కోటేశ్వరరావు, భూక్యా వెంకటేష్, రవి, చరణ్,టి.రమేష్,ఉపాధ్యాయుడు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి -జీఎస్‌పీ

*చర్ల, ప్రభాతవార్త :*
ఐటిడిఏ, మండల పరిషత్ స్కూల్‌లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు నాన్యమైన విద్య అందడం లేదని ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వెళ్ళకపోగా కొంతమంది ఉపాధ్యాయులు అసలే పాఠశాలకు పోకుండా డుమ్మా కొడుతూ విద్యార్థులను విద్య నుంచి దూరం చేస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో పాఠశాలలు తెరిచి మూడు రోజులు కావస్తున్నా చర్ల మండలం ఎర్రబోరు స్కూల్ మూడు రోజులుగా మూతబడి ఉండడంలో అధికారుల యొక్క నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనపడుతుందని మండిపడ్డారు. ఏజెన్సీలో నడుస్తున్న ఐటిడిఏ, జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్‌లో విద్యావిధానం సక్రమంగా విద్యార్థులకు అందుతుందో లేదో అనే విషయంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నెలకొకసారి ఆయా పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## 10మంది చిన్నారులకు అక్షరాభ్యాసం



*నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*
బడిబాట కార్యక్రమంలో భాగంగా పైనంపల్లి గ్రామం లోని అంగన్‌వాడీ పాఠశాల నందు శనివారం 10మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, పైనంపల్లి హైస్కూల్ హెచ్‌ఎం చంద్రిక, పిఎస్ స్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్‌లు నాగలక్ష్మి, మేరమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు భట్టివిక్రమార్క పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*
రాష్ట్ర డిప్యూటీ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం రాయగూడెం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డేకేక్‌ను బోయిన వేణు కట్‌చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరేపల్లి రవి, బల్లి వీరయ్య, గాలం వీరబాబు, అలెగ్జాండర్,బోయిన చందరరావు, తిరుపతి, వెంకయ్య, లింగం వేణు, గోపి, ప్రసాదు, బోయిన నాగమణి, కవిత, మట్టమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు




*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఏఐసీసీ సభ్యుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఈ వేడుకలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకు భట్టి విక్రమార్క చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, రౌతు నరసింహారావు, బంధం శ్రీనివాస్‌గౌడ్, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు(టీవీ), సుంకర శేషు, గానుక రమణ, అశోక్‌కుమార్, శీలం రామ్మోహన్‌రెడ్డి, కాపుల శ్రీను, కురుస చిట్టిబాబు, పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా మెడికల్ బోర్డును నిర్వహిస్తాం : సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



కొత్తగూడెం సింగరేణి, జూన్15 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో ఉద్యోగాల నియామాకాలు, మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ కార్యాలయంలో నుంచి సీఎండీ ప్రకటనను విడుదల చేశారు. దీనిలో సంస్థలో ఉద్యోగాలను ఇప్పిస్తామని, బోర్డు మెడికల్‌లో అన్‌ఫిట్ చేయించి వారసులకు ఉద్యోగాలను ఇప్పిస్తామని కొందరు మోసగాళ్లు కార్మికుల వద్దకు వెళ్లి ప్రలోభ పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారి మాటలను నమ్మవద్దన్నారు. కార్మికులకు ప్రతినెలా నిర్వహించే బోర్డు మెడికల్‌లో తీవ్ర అనారోగ్య సమస్యలతో ఉద్యోగం కొన సాగించలేని కార్మికులను తప్పని సరిగా అన్‌ఫిట్ చేస్తామన్నారు. దీనిలో ఇతరుల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. యాజమాన్యం విజ్ఞప్తి మేరకు అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ (సీఐడీ)లు మెడికల్ బోర్డుపై దృష్టిని సారించాయన్నారు. అక్కమార్కులు ఎవరైనా ఉక్కుపాదాన్ని మోపుతామన్నారు. మాయ మాటలతో మోసగిస్తున్న వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులు 9491 144 104 నంబరుకు, ఫోన్, వాట్సప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఫిర్యాదుదారుల పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు. నియామాకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉంటుందన్నారు. మాయమాటలతో వంచించే వారిపై కఠిన చర్యలుంటాయని, అక్రమాలకు పాల్పడితే ఏసీబీ, సీఐడీ సంస్థలతో విచారణ నిర్వహించి చట్టప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు. గతంలో మోసాలకు పాల్పడిన వారిపై కొనసాగుతున్న విచారణలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

















